<u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది. **27-06-2009** శనివారం ఉదయం గం.**10.30** ని॥లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సె క్ర ట రీ ,
విజయవాడ, తేది: **19-06-2009.** విజయవాడ నగరపాలక సంస్థ.

<u>ఎ జెం డా</u>

**1/2 -** ది.**29-12-08** సోమవారం ఉదయం గం.**10.30**ని॥లకు, ది.**30-12-08** మంగళవారము జరిగిన సాధారణ; ది.**30-03-2009**న జరిగిన ప్రత్యేక (బడ్జెట్ - రెవిన్యూ ఖర్చులు, రెవిన్యూ ఆదాయములు) మరియు ది.**29-5-09**న జరిగిన ప్రత్యేక (బడ్జెట్ - క్యాపిటల్ ఆదాయములు మరియు క్యాపిటల్ ఖర్చులు) సర్వ సభ్య సమావేశముల తీర్మానములను ధ్రువపర్చుట గురించి.

**2/3 -** విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని **122**వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

**3/4 -** శ్రీ గోకరాజు గంగరాజు, కృష్ణా డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ది.**18-9-08** గల లేఖలో వారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వారి సహాయంతో ఇండోర్ క్రికెట్ ప్రాక్టీసింగ్ నెట్స్ నిర్మించుటకు తీర్మానించి నారనియు కనుక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వాయువ్య దిక్కున KDCA-DV కృష్ణ మెమోరియల్ క్రికెట్ అకాడమీకి ప్రక్కన, హ్యాండ్ బాల్ ఏరియా వెనుకవున్న ఖాళీ స్థలములో **60** x 170 = 1133 చదరపు గజముల స్థలమును వారికి కేటాయించవలసినదిగా కోరియున్నారు. మరియు వారు సుమారు రూ.**25** లక్షలు ఖర్చుచేసి నేషనల్ మరియు ఇంటర్నేషనల్ క్రికెట్ క్రీడాకారులను తయారు చేయుటకు పథకము తయారు చేసినట్లు, విజయవాడ నగరపాలక సంస్థ వారి రూల్స్ మరియు రెగ్యులేషన్స్‌కు బద్ధులమై ఉండెదమని తెలిపినారు.

దరిమిలా సదరు విషయమును పరిశీలించగా ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వాయువ్య దిక్కున **60** x 150 = 1000 చదరపు గజముల ఖాళీ స్థలము కలదు. కనుక సదరు **1000** చదరపు గజముల స్థలమును కృష్ణా డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ వారికి కేటాయించు విషయములో తగు నిర్ణయము చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి**2-40416/07**).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**348**, తేది: **24-10-2008** మరియు
తీర్మానము నెం.**368**, తేది: **29-12-08** లందు వాయిదా వేయడమైనది)

**4/5 -** విజయవాడ నగరపాలక సంస్థ వారి ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నందు ఒలింపిక్ భవనమును నిర్మించుటకుగాను **1000** చ.గ.ల స్థలమును జిమ్ భవనము ప్రక్కగా మహాత్మా గాంధీ రోడ్డు వైపునకు వచ్చునట్లుగా కేటాయించవలసినదిగా శ్రీ మాగంటి వెంకట నరసింహ రావు గారు, **17**వ డివిజన్ కార్పోరేటర్ గారు ప్రతిపాదించినారు.

సదరు స్థలము కేటాయింపుకై సి.ఆర్. నెం.**21**, ది.**29-05-2006** ప్రకారం ఆఫీసు వారి రిమార్కులను కోరుతూ తీర్మానించడమైనది.

ప్రస్తుతము ఈ స్థలము నందు కార్పోరేషన్ వారి వాటర్ ట్యాంక్ నిర్మాణము జరుగుచున్నది. కావున ఒలింపిక్ భవనమునకు స్టేడియం పడమర ప్రక్కన **1000** చ.గ.ల స్థలమును కమీషనర్ గారు మరియు డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్సు వారు పరిశీలించి ఈ స్థలమును ఎటువంటి ఆటలు మరియు క్రీడలకు అవరోధము కల్గకుండా ఒలింపిక్ భవనమును నిర్మించుటకుగాను తదుపరి చర్యల నిమిత్తము ఆఫీసు సూచనను కౌన్సిల్ ముందు ఉంచడమైనది. (ఆర్.సి.డి.ఎస్.**148320/08**).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.**361**, తేది: **24-10-2008** మరియు
తీర్మానము నెం.**369**, తేది: **29-12-08** లందు వాయిదా వేయడమైనది)

5/6 – శ్రీ ఎ.రమణా రావు (అర్జున మరియు ద్రోణాచార్యుల అవార్డు గ్రహీత) ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ వారు తమ లేఖలో వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవాడ నందు నైపుణ్యము కలిగిన యువ క్రీడాకారులను తయారు చేయుటకుగాను శిక్షణా శిబిరమును నెలకొల్పుటకు అంగీకారము తెల్పినందున అందుకుగాను చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, పటమట నందు గల ఖాళీ స్థలమును కేటాయించవలసినదిగా కోరినారు.

దీనిపై పట్టణ ప్రణాళికా విభాగం వారు సదరు స్టేడియమునకు దక్షిణం వైపు సుమారు **4000** చ.గ.ల స్థలం కలదనియు ప్రస్తుతం రైతు బజారు యొక్క షెడ్లులు రిపేరు నిమిత్తం ఈ స్థలమును రైతు బజారు వారికి కేటాయించినారు. రైతు బజారు షెడ్లులు రిపేరు పూర్తి అయిన పిదప సదరు స్థలమును వాలీబాల్ అసోసియేషన్ వారికి శిక్షణ నిమిత్తం తాత్కాలికముగా కేటాయించవచ్చునని తెల్పినారు.

సదరు విషయముపై కౌన్సిల్ నందు సి.ఆర్. నెం.**198**, ది.**06-08-2007** ప్రకారం పూర్తి వివరములతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

కౌన్సిల్ తీర్మానము నెం.**173**, ది.**21-08-2008** ప్రకారము వాలీబాల్ అసోసియేషన్ వారిని స్టేడియం నందు శిక్షణా శిబిరములను ప్రస్తుతము **3** నెలలపాటు నిర్వహించుకొనవలసినదిగా తెల్పుతూ శిక్షణకు సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టును ఇవ్వవలసినదిగా కోరినారు.

సదరు కౌన్సిల్ కోరిన విధముగా శ్రీ ఎ.రమణా రావు గారు ప్రాజెక్టు రిపోర్టును సమర్పించినందున వాలీబాల్ శిక్షణా శిబిరములను అనుమతి ఇవ్వవలసినదిగా తెల్పుచూ తగు చర్యలు నిమిత్తం కౌన్సిల్ ముందు ఉంచడమైనది. (ఆర్.సి.జి**2-40416-1/07**).

(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.**371**, తేది: **29-12-08** నందు పరిశీలన నిమిత్తం వాయిదా వేయడమైనది)

6/7 – మున్సిపల్ సాలిడ్ వేస్ట్ నిర్వహణకు, వ్యాపార సంస్థలు మరియు యిళ్ళ నుంచి యూజర్ ఛార్జీ వసూలు చేయుట గురించి సుప్రీమ్ కోర్టు వారి ఆదేశముల మేరకు మున్సిపల్ సాలిడ్ వేస్ట్ రూల్సు **2000** ప్రకారము నిర్వహించ వలెనన్న చెత్త నిర్వహణ ఖర్చులు అనూహ్యముగా పెరిగినందున ఖర్చు టన్నుకు రూ.**600/-**లు, రాబడి (డి అండ్ ఓ ట్రేడ్ రూపేణా మరియు కన్సెర్వెన్సీ టాక్స్ ద్వారా) రూ.**200/-**లు అయినందు వలన భవిష్యత్తులో చెత్త నిర్వహణ వ్యయము యింకనూ పెరగనున్నందున ఆపరేషన్ మరియు మెయింటనెన్స్‌కు సరిపడు ధనము నగరపాలక సంస్థపై అధిక భారము పడకుండా సమకూర్చుకొనవలసిన ఆవశ్యకత వున్నది.

అందువలన యూజర్ ఛార్జెస్ రూపేణా, వ్యాపార సంస్థల నుండి (డి అండ్ ఓ ట్రేడ్ పరిధిలోనికి వచ్చు) మరియు యింటి యజమానుల నుంచి కూడా వసూలు చేయవలెనని నిర్ణయించి రుసుమును రాబట్టు విధమును కౌన్సిల్ వారి ముందు వారి ఆమోదము కొరకు వుంచడమైనది. నగరములో గల **21,053** వ్యాపార సంస్థల నుంచి మరియు **1,57,214** హౌస్ అసెస్‌మెంట్స్‌ను వివిధ తరగతులుగా విభజించి వారిపై మధించిన యూజర్ ఛార్జెస్ క్రింది విధముగా పట్టికలో తెలుప జరిగినది.

<u>వ్యాపార సంస్థలు – యూజర్ ఛార్జెస్ – ప్రజారోగ్య శాఖ</u>

| క్రమ సంఖ్య | వాణిజ్యపరమైన యూనిట్ల సంఖ్య | నిర్దేశించబడిన రేటు నెలకు రూ. | షుమారు యూజర్ ఛార్జెస్ నెలకు రూ. | షుమారు యూజర్ ఛార్జెస్ సంవత్సరమునకు రూ.(లక్షలలో) |
|---|---|---|---|---|
| 1 | 9,340 | 50/- | 4,67,000/- | 56,04,000/- |
| 2 | 7,808 | 100/- | 7,80,800/- | 93,69,600/- |
| 3 | 1,467 | 200/- | 2,93,400/- | 35,20,800/- |
| 4 | 1,564 | 500/- | 7,82,000/- | 93,84,000/- |
| 5 | 747 | 1,000/- | 7,47,000/- | 89,64,000/- |
| 6 | 13 | 1,500/- | 19,500/- | 2,34,000/- |
| 7 | 114 | 2,000/- | 2,28,000/- | 27,36,000/- |
| Total : | 21,053 | | 33,17,700/- | 3,98,00,000/- |

యింటి పన్ను – యూజర్ ఛార్జెస్ – రెవిన్యూ శాఖ

| క్రమ సంఖ్య | స్లాబ్ | అసెస్మెంట్ సంఖ్య | ప్రతిపాదించిన రేటు శాతములో | షుమారు యూజర్ ఛార్జెస్ నెలకు రూ. | షుమారు యూజర్ ఛార్జెస్ సంవత్సరమునకు రూ. (లక్షలలో) |
|---|---|---|---|---|---|
| 1 | 0-400 | 81,714 | 5% | 5/- | 16,00,000/- |
| 2 | 400-800 | 30,000 | 10% | 10/- | 36,00,000/- |
| 3 | 800-1200 | 15,500 | 20% | 35/- | 62,00,000/- |
| 4 | Above 1200 | 30,000 | 30% | 75/- | 3,00,00,000/- |
| | Total : | 1,57,214 | | | 4,14,00,000/- |

(ఆర్.సి.ఎఫ్.1-163019/2008)
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.416, తేది: 29-12-2008 నందు వాయిదా వేయడమైనది)

7/8 – పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఢిల్లీ వారు ''పబ్లిక్ హెల్త్ / ఎన్విరాన్మెంటల్ యింజినీరింగ్'' నందు 2 సం.ముల పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సును స్పాన్సరు చేయుచున్నందున అర్హత గల వారిని నామినేట్ చేయవలసినదిగా కోరినందున విజయవాడ నగరపాలక సంస్థ తరఫున శ్రీ యం.యస్.స్వామినాయుడు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారిని నామినేట్ చేయుచూ, సదరు విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించి జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. మరియు బి.యస్.యు.పి. ప్రాజెక్టు పనులకు సంబంధించిన విషయములను సదరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్థాయి గల అధికారి ఢిల్లీ నుండి సమీక్షించుటకు అవసరము మరియు ఉపయోగకరముగా వుండు విషయము దృష్టిలో పెట్టుకొని కోర్సు పూర్తిచేయు 2 సంవత్సరముల కాలము అతని జీతభత్యములు మరియు అతని స్టడీ టూర్ ఖర్చులు భరించుటకు మరియు సదరు కాలమునకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టు ఖాళీగా ఉంచుటకు అంగీకరించుచూ యింజనీర్-యిన్-ఛీఫ్,హైదరాబాద్ వారికి తెలియజేయడమైనది.

సదరు యిండియన్ యిన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఢిల్లీ వారు సదరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారికి ''పబ్లిక్ హెల్త్ / ఎన్విరాన్మెంటల్ యింజినీరింగ్'' 2 సంవత్సరములు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులో అడ్మిషను ఖాయము చేసినందున సదరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారి వద్ద నుండి ఒకవేళ ప్రభుత్వము తన నామినేషను తిరస్కరించిన యెడల విజయవాడ నగరపాలక సంస్థ తనపై ఖర్చుపెట్టిన సొమ్ము తిరిగి చెల్లించుదుననియూ, కోర్సు పూర్తి చేసిన పిదప విజయవాడ నగరపాలక సంస్థకు తన సేవలందించగలనని అండర్టేకింగ్ తీసుకొని అతనిని ది.26-7-2008న ఐ.ఐ.టి. ఢిల్లీ యందు సదరు పేర్కొనబడిన కోర్సులో జాయిన్ అగుటకు రిలీవ్ ఆర్డరు జారీ చేయటమైనది.

ప్రభుత్వము వారు తమ జి.ఓ.ఆర్.టి. నెం.1571, ది.19-11-2008 నందు సదరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ యం.యస్. స్వామి నాయుడు గారిని పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖచే స్పాన్సరు చేయబడిన ''పబ్లిక్ హెల్త్ / ఎన్విరాన్మెంటల్ యింజినీరింగ్'' 2 సంవత్సరముల పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు (2008-2010) చేయుటకు అనుమతించుచూ, సదరు కాలమునకు సంబంధించి అతని జీతభత్యములు మొదలగునవి విజయవాడ నగరపాలక సంస్థ నిధుల నుండి ఖర్చు చేయుటకు అనుమతించుచూ ఉత్తర్వులు జారీ చేసినారు.

కావున, శ్రీ యం.యస్.స్వామినాయుడు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారిని భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ స్పాన్సరు చేయబడిన ''పబ్లిక్ హెల్త్ / ఎన్విరాన్మెంటల్ యింజినీరింగ్'' 2 సం.ముల పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు (2008-2010)ను నగరపాలక సంస్థ తరఫున చేయుటకు మరియు సదరు కాలమునకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టు ఖాళీగా ఉంచుచూ సదరు కాలమునకు అతని జీత భత్యములు మరియు స్టడీ టూర్కు అగు ఖర్చు రూ.6,20,000/-లు (అక్షరాల ఆరు లక్షల యిరవై వేలు మాత్రమే) మంజూరు చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.సి4-130437/2008).

8/9 - కార్పోరేషన్ చట్టములోని 98వ సెక్షను ననుసరించి, విజయవాడ నగరపాలక సంస్థ ది.01.02.2008న తీర్మానము నెం.335, నందు ఈ క్రింది 11 ప్రత్యేక కమిటీలను (సభ్యులతో సహా) ఏర్పాటు చేసియున్నారు.

1) క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ
2) సాంస్కృతిక కార్యక్రమాలు, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ
3) పారిశుద్ధ్య, ఆరోగ్య ప్రత్యేక కమిటీ
4) ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటి
5) రోడ్లు, భవనాలు, డ్రైయినేజి, వంతెనలు,ఫ్లై – ఓవర్లు ప్రత్యేక కమిటి
6) విద్యా విషయక ప్రత్యేక కమిటీ,
7) లైటింగ్ ప్రత్యేక కమిటీ
8) మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటి
9) నగర సమగ్రాభివృద్ధి ప్రత్యేక కమిటీ
10) మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటి
11) మంచినీటి సరఫరా ప్రత్యేక కమిటీ

చట్టములో నిర్ధేశించిన 98వ సెక్షనులోని సబ్ సెక్షను (4) బైలా ప్రకారము పై ప్రత్యేక కమిటీలు అందు గల సభ్యుల నుండి ది.23.02.2008 తేదీన ఒకరిని ఛైర్మన్ గాను మరియొకరిని డిప్యూటి ఛైర్మన్ గాను ఎన్నుకొనబడి, అప్పటి నుండి ప్రత్యేక కమిటీలు నిర్వహించబడుచున్నవి. ప్రత్యేక కమిటీల యొక్క కాల పరిమితి ఒక సంవత్సర కాలము మాత్రమే, కావున సదరు బైలా నెం.4 ప్రకారము 11 ప్రత్యేక కమిటీల కాల పరిమితి ది.22.02.2009 తో ముగిసియున్నది ( ఆ తదుపరి ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చియున్నది ). . కావున పైన చెప్పిన ప్రత్యేక కమిటీలు పునరుద్దరించు విషయముపై కౌన్సిల్ వారు తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచన కౌన్సిలు ముందుంచటమైనది. (ఆర్.సి.యం1. 60316/2005)

9/10 - శ్రీ బొడ్డు అప్పలనాయుడు, 15వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో రాణిగారితోటలోని డోర్ నెం.41-30/4-1 నుండి 41-30/4-34 గల రోడ్డునకు డోరు నెం.41-1/15-1 నుండి 41-1/15-28 వరకూ రెండు రోడ్లు కలిగిన ఒకే రోడ్డుకు యిప్పటి వరకూ ఎటువంటి పేరు లేకపోవుటచేత ఆ వీధికి ''బొడ్డు అప్పలస్వామి వీధి''గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు తమ తీర్మానము నెం.4/59, ది.30-1-08 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించుచూ తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియజేయునది కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.290, ది.28-12-2007న గల తీర్మానములో ఏ విధమైనటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతోపాటు ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా గైడ్‌లైన్స్‌తో తీర్మానించియున్నారు.

పై తీర్మానము ప్రకారము రాణిగారితోటలో గల డోర్ నెం.41-1/17-1 నుండి 41-1/17-7 ఎడమ వైపున; డోర్ నెం.41-1/17-8 నుండి 41-1/17-13 కుడి వైపున గల రోడ్డునకు ''బొడ్డు అప్పలస్వామి వీధి''గా నామకరణము చేయుటపై కార్పోరేషన్ వారి నిర్ణయము కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది (ఆర్.సి.జి7-7552/08).

10/11- శ్రీ బొడ్డు అప్పలనాయుడు, 15వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో రాణిగారితోట 15వ డివిజన్‌లో గల డోర్ నెం.41-1/17-1 నుండి 41-1/17-7 ఎడమ వైపున; 41-1/17-8 నుండి 41-1/17-13 కుడి వైపున గల రోడ్డునకు ''ముని అచ్చెయమ్మ వీధి'' గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు తమ తీర్మానము నెం.3/58, ది.30-1-08లో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియజేయునది కార్పోరేషన్ వారు తమ తీర్మానము నెం.290, ది.28-12-2007న గల తీర్మానములో ఏ విధమైనటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతోపాటు ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా గైడ్‌లైన్స్‌తో తీర్మానించియున్నారు.

పై తీర్మానము ప్రకారము రాణిగారితోటలో గల డోర్ నెం.41-1/17-1 నుండి 41-1/17-7 ఎడమ వైపున; 41-1/17-8 నుండి 41-1/17-13 కుడి వైపున గల రోడ్డునకు ''ముని అచ్చెయమ్మ వీధి'' గా నామకరణము చేయు విషయమై కార్పోరేషన్ వారి నిర్ణయము కోరుచూ వుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది (ఆర్.సి.జి7-7549/08).

11/12- శ్రీమతి అన్నే ప్రసన్న, డిప్యూటీ మేయరు గారు తన ప్రతిపాదనలో గుణదల, పడవల రేవు ప్రాంతములోని డోర్ నెం.45-12లోని ఏరియాకు ''గోపిశెట్టి కోటేష్ వీధి'' గా నామకరణము చేయవలసినదిగా కోరియున్నారు. సదరు గోపిశెట్టి కోటేష్ పడవల రేవు ఏరియాకు సంబంధించి అనేక సామాజిక సేవలందించినట్లు సదరు వ్యక్తి యాక్సిడెంట్‌లో చనిపోయినట్లు అతని జ్ఞాపకార్థం పై వీధికి ''గోపిశెట్టి కోటేష్ వీధి''గా నామకరణము చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు తమ తీర్మానము నెం.10/65, ది.30-1-08లో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.290, ది.28-12-2007న గల తీర్మానములో ఏ విధమైనటువంటి పేర్లు లేని వీధులకు పేర్లు పెట్టు విషయముపై స్థానిక కార్పోరేటర్, ప్రజలు సూచించిన ప్రముఖుల పేర్లతోపాటు ఆ వీధులలో నివసించుచున్న ప్రజలు ఎవరైనా రోడ్డు వేయుటకు అగు ఖర్చును చెల్లించుటకు స్వచ్ఛంధముగా ముందుకు వచ్చిన యెడల వారు సూచించిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా గైడ్‌లైన్స్‌తో తీర్మానించియున్నారు.

పై తీర్మానము ప్రకారము గుణదల, పడవల రేవు ప్రాంతములోని డోరు నెం.45-12లోని ఏరియాకు ''గోపిశెట్టి కోటేష్ వీధి'' గా నామకరణము చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు వుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది (ఆర్.సి.జి7-7558/08).

12/13- విజయవాడ నగరపాలక సంస్థలోని 2 శానిటరీ సూపర్‌వైజర్ పోస్టులలో ఒక శానిటరీ సూపర్‌వైజర్ పోస్టు శ్రీ ఎస్.పరశు రామయ్య గారు ది.30-6-2004వ తేదీన పదవీ విరమణ చేయుట వలన ఖాళీ ఏర్పడినది.

శానిటరీ సూపర్‌వైజర్ పోస్టుకు ఫీడర్ కేటగిరి శానిటరీ ఇన్‌స్పెక్టరు పోస్టు అయి వున్నదనియు అందువలన ఆ పోస్టును శానిటరీ ఇన్‌స్పెక్టరు నుండి ప్రమోషన్‌పై భర్తీ చేయవలసి వున్నదనియు, శానిటరీ ఇన్‌స్పెక్టరులలో సీనియారిటీ ప్రకారము ఈ దిగువ తెలిపిన యిరువురు సీనియర్స్ అయివున్నందున వారితో కూడిన ప్యానల్‌ను తయారు చేయడమైనది :

1. శ్రీ పి.ఎస్.కె.విశ్వనాథం, శానిటరీ ఇన్‌స్పెక్టరుగా విధులలో చేరిన తేది: 1-12-1985
2. శ్రీ జి.రామమోహన రావు, శానిటరీ ఇన్‌స్పెక్టరుగా విధులలో చేరిన తేది: 19-11-1988

కావున, పై ప్యానల్‌ను ఆమోదించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.13-154622/2008).

**13/14-** ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-**3**, సర్కిల్-**3** నెం.ఇ.ఇ.**3-2885/06**, ది.**29-10-08** గల నోటులో గాయత్రీ నగర్ **3**వ లైను నివాసి శ్రీమతి గద్దె ఝాన్సీరాణి, గాయత్రీ నగర్ **3**వ లైనుకు 'గద్దె గోపాల కృష్ణయ్య రోడ్డు' గా నామకరణం చేయవలసినదిగా, సదరు రోడ్డును సి.సి. రోడ్డుగా వేయుటకు అగు ఖర్చులో **30%** తాను భరించ గలనని తెలిపినారని, అధ్యక్షులు, గాయత్రీనగర్ మరియు రామచంద్రా నగర్ బిల్డింగ్ ఓనర్స్ అసోసియేషన్ వారు సదరు రోడ్డునకు 'గద్దె గోపాలకృష్ణయ్య రోడ్డు' గా నామకరణం చేయవలసినదిగా కోరినారని మరియు **8**వ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి నల్లూరి ఉషారాణి గారు సదరు రోడ్డును సి.సి.రోడ్డుగా వేయుటకు **30%** కంట్రిబ్యూషన్ క్రింద రూ.**2,26,500/-**లు చెల్లించినందున సదరు రోడ్డునకు 'గద్దె గోపాలకృష్ణయ్య వీధి'గా నామకరణం చేయవలసినదిగా కోరివున్నందున సదరు రోడ్డునకు నామకరణం చేయుటకు చర్యలు తీసుకొన వలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది H.M.C. Act, 1955 సెక్షన్ **418 (1)** ప్రకారం కౌన్సిల్ వారి ఆమోదంతో వీధులకు నామకరణం చేయుటకు కమీషనరు గారికి అధికారములు కలవు.

కావున, గాయత్రీ నగర్‌లోని **3**వ లైను రోడ్డును సి.సి.రోడ్డుగా వేయుటకు **30%** కంట్రిబ్యూషన్ క్రింద రూ.**2,26,500/-**లు చెల్లించినందున సదరు రోడ్డునకు 'గద్దె గోపాల కృష్ణయ్య వీధి' గా నామకరణం చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది.
**(ఆర్.సి.జి7-100434/09).**

**14/15-** శ్రీ శిష్ట్లా రామలింగమూర్తి, **51**వ డివిజన్ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో **51**వ డివిజన్‌లోని బసవతారక నగర్ నందు శ్రీ షేక్ నాసర్‌వలి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుల నిధులతో నిర్మించిన రీడింగ్ రూం మరియు మహిళలకు ఉపయోగపడు భవనమునకు స్థానిక ప్రజలు మరియు ఎం.ఎల్.ఏ., గారి అభీష్టం ప్రకారం కంటెపూడి సుధాకర్ గారి జ్ఞాపకార్థము ''విజయవాడ నగరపాలక సంస్థ - శ్రీ కంటెపూడి సుధాకర్ స్మారక గ్రంధాలయము'' అని నామకరణము చేయవలసినదిగా కోరివున్నారు. దీనిపై శ్రీ షేక్ నాసర్‌వలి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గారు వ్రాసిన లేఖ జతపర్చినారు.

కావున, **51**వ డివిజన్‌లో బసవతారక నగర్‌లో నిర్మించిన రీడింగ్ రూమ్‌నకు ''విజయవాడ నగరపాలక సంస్థ శ్రీ కంటెపూడి సుధాకర్ స్మారక గ్రంధాలయము'' గా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. **(ఆర్.సి.జి7-154759/08).**

**15/16-** దరఖాస్తుదారు శ్రీ జి.నారాయణరావు, కార్యదర్శి, శ్రీ పోలవరపు కోటేశ్వర రావు విగ్రహ కమిటీ, తమ దరఖాస్తులో ప్రముఖ కవి, రచయిత, వ్యాసకర్త, స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త అయిన శ్రీ పోలవరపు కోటేశ్వర రావు గారు ది.**2-3-08**న దివంగతులైనట్లు, ఆయన అనేక రచనలు చేసినట్లు, ఆయన రచనలు హిందీ, ఇంగ్లీషు భాషలలో అనువాదం అయినట్లు, ఆయనకు అనేక సాహిత్య, సాంస్కృతిక, సామాజిక అవార్డులు ఇవ్వబడినట్లు తెలుపుచూ వారి విగ్రహమును తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేయుటకు అనుమతించవలసినదిగా కోరివున్నారు. సదరు విగ్రహం ఏర్పాటుకు అగు ఖర్చు తామే భరించగలమని తెలిపివున్నారు.

ఇందుపై తెలియచేయునది, గతంలో కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.**109**, ది.**29-6-95**లో శ్రీ గుడిపాటి వెంకటాచలం గారి విగ్రహాన్ని, తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం లోపలి భాగములో ఏర్పాటుకు అనుమతిస్తూ, రాబోయే కాలంలో దివంగతులైన ప్రముఖ కళాకారులు, సాంస్కృతిక సాహిత్య వేత్తలు, తత్వశాస్త్రవేత్తలు, చారిత్రక పురుషుల విగ్రహాలను ఏర్పాటు చేయుటకు ఆయా సంస్థలు, వ్యక్తుల నుండి ప్రతిపాదనలు వచ్చిన యెడల కౌన్సిల్ పరిశీలించిన పిమ్మట పైన పేర్కొన్న స్థలంలో ఏర్పాటుకు తీర్మానించివున్నారు.

సదరు తీర్మానం ప్రకారం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం ఆవరణలో **4** విగ్రహాలను ఏర్పాటు చేయబడినవి. కళాక్షేత్రంలో ఏర్పాటు చేయబడిన శ్రీ జంధ్యాల మరియు త్రిపురనేని రామస్వామి చౌదరి విగ్రహాల మధ్యన శ్రీ పోలవరపు కోటేశ్వర రావు గారి విగ్రహం ఏర్పాటుకు స్థలము స్కెచ్‌లో చూపిన విధముగా కలదు.

కావున, ప్రముఖ కవి శ్రీ పోలవరపు కోటేశ్వర రావు గారి విగ్రహంను తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ జంధ్యాల మరియు త్రిపురనేని రామస్వామి చౌదరి విగ్రహాల మధ్యన సదరు విగ్రహ ఏర్పాటు కమిటీ వారి స్వంత ఖర్చుపై ఏర్పాటు చేయుటకు కార్పోరేషన్ వారి ఆమోదము కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-107180/09).

16/17- 28వ డివిజన్, హెచ్.బి.కాలనీ 60 అడుగుల రోడ్డులో ఉన్న ట్రైయాంగులర్ పార్కులో ఉత్తరం వైపు స్థలములో గౌ॥ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి శిలా విగ్రహమును వారి అభిమానుల సొంత ఖర్చులతో ప్రతిష్టించుకొనుటకు అనుమతి ఇవ్వవలసినదిగా శ్రీ పత్తి నాగేశ్వర రావు, 28వ వార్డు మెంబర్ గారు ప్రతిపాదించగా, కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.37, తేది: 4-4-08 నందు ఆఫీసు రిమార్కులు కోరగా, అందుపై పట్టణ ప్రణాళిక సిబ్బంది పై ప్రతిపాదనను పరిశీలించి, హెచ్.బి. కాలనీ, 60 అడుగుల రోడ్డులో వున్న ట్రైయాంగులర్ పార్కులో ఉత్తరం వైపు 5 x 5 చదరపు అడుగుల స్థలములో శ్రీ పెన్నిరెడ్డి సూర్య ప్రకాశరావు వీర జవాన్ (కార్గిల్) వారి విగ్రహమునకు దగ్గరలో ట్రాఫిక్‌నకు మరియు పాదచారులకు ఇబ్బంది లేకుండా గౌ॥ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహము నెలకొల్పుటకు అనుకూలముగా వున్నదని తెల్పుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

కావున పై ప్రతిపాదన కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది.
(ఆర్.సి.జి1-161528/08).

17/18- శ్రీ గోగుల రమణారావు, 54వ డివిజన్ కార్పోరేటర్ తన ప్రతిపాదనలో తాము కార్పోరేటర్స్ స్టడీ టూర్‌లో చూసిన ఢిల్లీ కార్పోరేషన్ వారు 850 కోట్ల ఖర్చుతో నిర్మించుచున్న 28 అంతస్తుల భవనం వలెనే కార్పోరేషన్‌నకు ఎంతో ఆదాయం వచ్చేటటువంటి కాంప్లెక్స్, మన బడ్జెట్‌కు అనుగుణంగా పరిమితులకు లోబడి నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించివున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారు నెం.205, ది.23-8-08 గల తమ తీర్మానంలో ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించివున్నారు.

ఇందుపై టౌన్ సర్వేయర్ గారు తమ రిమార్కులలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో బహుళ అంతస్తుల భవన నిర్మాణం చేయుటకు అనువైన మునిసిపల్ లేక ప్రభుత్వ ఖాళీ స్థలము లేదని తెలిపివున్నారు. కావున ఇదే విషయం కౌన్సిల్ వారికి తెలుపుచూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది.
(ఆర్.సి.జి1-143303/2008).

18/19- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయములోగల పౌర సేవా కేంద్రములో జనన మరణ ధృవీకరణ పత్రముల కొరకు వచ్చు ప్రజలకు ఫారము నింపుటలో హెల్ప్ డెస్క్ అసిస్టెంటు తోడ్పడుతుంటారు. సదరు ఫారములను ఆఫీసు స్టేషనరీ రూముల నుండి తీసుకొనివచ్చి సాయంత్రము వెళ్లునపుడు ఖాళీ ఫారములను డి.యస్.ఓ. గారికి కేటాయించిన రూములో గల డెస్కు నందు తాళమువేసి భద్రపరచుట జరుగుచున్నది. ది.17-8-2007న డెస్కు తెరచి చూడగా అందు సుమారు 12 పుస్తకములు (ఒక్కొక్కటీ 100 ఫారములు గలవి) పోయినట్లుగా గుర్తించి సంబంధిత హెల్ప్ డెస్క్ అసిస్టెంట్ ఆఫీసునకు రిపోర్టు చేసినారు.

దానిపై సంబంధిత హెల్ప్ డెస్క్ అసిస్టెంట్ అయిన శ్రీమతి యం.నిర్మల జ్యోతి, జూనియర్ అసిస్టెంట్‌కు రికార్డు భద్రపరచు విషయములో నిర్లక్ష్యముగా వ్యవహరించినందున ఆంధ్రప్రదేశ్ సి.సి.ఎ. రూల్సు 1991 ప్రకారము ఆమెకు ఛార్జి మెమోను ది.14-9-2007న యివ్వటమైనది.

శ్రీమతి యం.నిర్మల జ్యోతి, జూనియర్ అసిస్టెంటు గారు ది.4-10-07వ తేదీన గల సంజాయిషీలో తనకు హెల్ప్ డెస్క్ కౌంటరులో రికార్డు భద్రపరచుకొనుటకు ఎటువంటి అలమారాలుగానీ, కబోర్డ్స్‌గానీ కల్పించనందున డి.యస్.ఓ. గారి రూములో భద్రపరచుచున్నానని, సదరు ఖాళీ ఫారములు పోవుట వలన తన తప్పిదము కాదని తెలిపినారు.

సదరు సంజాయిషీపై ఎంక్వైయిరీ ఆఫీసరుగా డిప్యూటీ కమీషనర్ (రెవిన్యూ) గారిని నియమించి, విచారించగా సదరు అభియోగములు నిజమని నిర్ధారింపబడినవి.

ఎంక్వైరీ ఆఫీసరు రిపోర్టు ననుసరించి శ్రీమతి యం.నిర్మల జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ గారికి ఒక సంవత్సరము వార్షిక యింక్రిమెంటును తాత్కాలిక పద్ధతిపై నిలుపుదల చేయుచూ ది.15-4-2008న ఉత్తర్వులు జారీ చేయడమైనది.

శ్రీమతి యం.నిర్మల జ్యోతి, జూనియర్ అసిస్టెంటు గారు తన అర్జీ నందు తనకు విధించిన శిక్ష వలన ఏడాదిపాటు ఆర్థికముగా యింక్రిమెంటు లాభములు కోల్పోవుదునని తెలుపుతూ సదరు శిక్షను రద్దుపరచవలసినదిగా కౌన్సిల్ వారిని కోరినారు.

సదరు అర్జీపై విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.296, ది.24-10-2008లో ఆఫీసు వారు విధించిన శిక్షను మొదటి తప్పుగా భావించి శిక్షను రద్దుపరచుచూ తీర్మానించినారు.

శ్రీమతి యం.నిర్మల జ్యోతి, జూనియర్ అసిస్టెంటు గారు విధి నిర్వహణలో రికార్డులను సక్రమముగా భద్రపరచక బాధ్యతారాహిత్యముగా వ్యవహరించినందున, విధించిన శిక్షను రద్దుచేసినచో, తోటి ఉద్యోగస్తుల నందు చెడు సంకేతములు వెళ్లుటకు అవకాశము ఉన్నందున, సదరు కౌన్సిల్ తీర్మానము రద్దుపరచవలసినదిగా ప్రభుత్వము వారిని ఈ కార్యాలయపు లేఖ నందు ది.17-11-2008లో కోరడమైనది.

ప్రభుత్వము వారు తమ మెమో నెం.1351/కె2/2009-1, ది.07-03-2009లో సదరు కౌన్సిలు తీర్మానము (నెం.296, ది.24-10-2008) ఆఫీసు పరిపాలనకు విరుద్ధముగా ఉన్నందున, ఎందుకు రద్దుచేయకూడదో 15 రోజులలోపు తెలియజేయవలసినదిగా నగరపాలక సంస్థ మేయరు గారిని కోరినారు.

నగరపాలక సంస్థ నుంచి ఎటువంటి సమాధానము రానందున ప్రభుత్వము వారు జి.ఓ.ఆర్.టి. నెం.657, ది.1-5-2009 నందు విజయవాడ నగరపాలక సంస్థ వారు చేసిన తీర్మానము నెం.296, ది.24-10-2008ని రద్దుచేయుచూ ఉత్తర్వులు జారీ చేసినారు.

ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.సి24-129664/08).

19/20- ప్రభుత్వము వారు ఫైనాన్స్ (SMPC) డిపార్టుమెంట్ ద్వారా జి.ఓ. నెం.61, ది.21-02-2009లో అగ్ని ప్రమాదాల నివారణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీస్ చట్టం 1999 సెక్షన్ 13 వర్తించు అన్ని భవన నిర్మాణ ప్లానులను పరిశీలించుటకు మరియు పిరియాడికల్ తనిఖీ చేయుటకుగాను ఈ క్రింది తెలిపిన కేడర్ గల సూపర్ న్యూమరరీ పోస్టులను కల్పించి సదరు పోస్టులను ఆంధ్రప్రదేశ్ ఫైర్ మరియు ఎమర్జెన్సీ సర్వీసెస్ డిపార్టుమెంట్ నుండి డిప్యుటేషన్‌పై తీసుకొనుటకు 4 ఇతర ప్రధాన నగరాలతోపాటు విజయవాడ నగరపాలక సంస్థలో ఫైర్ ప్రివెన్షన్ వింగ్ ఏర్పాటు చేయుచూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

| పోస్టు పేరు | పోస్టుల సంఖ్య | పే స్కేలు రూ. |
|---|---|---|
| రీజనల్ ఫైర్ ఆఫీసర్ | 1 | 12385 - 27750 |
| డివిజనల్ ఫైర్ ఆఫీసర్ (జిల్లా ఫైర్ ఆఫీసర్) | 1 | 10285 - 24200 |
| స్టేషన్ ఫైర్ ఆఫీసర్ | 1 | 6675 - 15500 |

ప్రభుత్వము వారు పైన తెలిపిన సూపర్ న్యూమరరీ పోస్టుల జీతాలను ప్రభుత్వముపై ఎటువంటి భారం లేకుండా సంబంధిత మున్సిపల్ కార్పోరేషన్ వారే తమ నిధుల నుండి చెల్లించవలెనని ఉత్తర్వులలో పేర్కొనినారు.

దీనిపై ప్రభుత్వము వారు (M.A. & U.D.) డిపార్టుమెంట్ ద్వారా జి.ఓ. ఎం.ఎస్. నెం.174, ది.24-2-09లో జి.ఓ.నెం.61, ది.21-2-2009 ప్రకారము ఫైర్ ప్రివెన్షన్ వింగ్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా, సదరు ఫైర్ ప్రివెన్షన్ వింగ్ సంబంధిత మున్సిపల్ కార్పోరేషన్ అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్‌లో మరియు కార్పోరేషన్ వారిచే అప్పగించు పనులు ప్రకారం విధులు నిర్వహించవలెనని డైరెక్టర్ జనరల్, ఫైర్ సర్వీసెస్ వారిచే అవసరమైన అధికారాలను డెలిగేషన్స్ చేయవలెనని మరియు ఫైర్ ప్రివెన్షన్ వింగ్ సక్రమంగా నిర్వహించుటకు అవసరమైన ప్రాథమిక సదుపాయములు కల్పించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

కావున ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.61, ది.21-2-09ను మరియు 174, ది.24-2-09లను సమాచారము మరియు రికార్డు చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి7-113832/09).

**20/21-** ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.**104**, ది.**31-03-2009**లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు కరువు భత్యము **42.390%** నుండి **51.810%** వరకు పెంచుతూ ది.**1-1-2009** నుండి **31-03-2009** వరకు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయుటకు మరియు ది.**01-04-2009** నుండి జీతముతోపాటు చెల్లించుటకు సంబంధించిన జి.ఓ.ను రికార్డు చేయు నిమిత్తముగా పుంచడమైనది. **(**ఆర్.సి.సి**1-11643/2005).**

**21/22-** గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.**108**, ది.**1-4-09** నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ **42.390%** నుండి **51.810%** వరకు పెంచుతూ, అరియర్సు ది.**1-1-09** నుండి ది.**31-03-09** వరకు ఏప్రియల్, **2009** పింఛనుతోపాటు మే నెలలో చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.**108**, ది.**1-04-09** నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లకు వర్తింపు చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. **(**ఆర్.సి.సి**11-16603/2006).**

**22/23-** **2**వ డివిజన్‌లోని భారతీ నగర్ **5**వ రోడ్డు నందు నగరపాలక సంస్థ వారి ఖాళీ స్థలము నందు పార్కు అభివృద్ధి చేయుటకు కంట్రిబ్యూషన్‌గా రూ.**50,000/-**లను శ్రీ కడియాల బుచ్చిబాబు గారు అందజేసియున్నారు. మరియు ఏర్పాటైన పార్కునకు వారి తండ్రి గారి పేరు ''శ్రీ కడియాల శివరామకృష్ణయ్య వి.యం.సి. పార్కు'' గా నామకరణము చేయవలసినదిగా కోరినారు.

కావున, అభివృద్ధి చేయబడుచున్న ఆ పార్కునకు ''శ్రీ కడియాల శివరామకృష్ణయ్య వి.యం.సి. పార్కు'' గా నామకరణము చేయు విషయము ఆమోదించుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది. **(**ఆర్.సి.హెచ్.**1-110929/09).**

<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, **14**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**23/24-** **14**వ డివిజన్‌లోని బాలాజీ నగర్, గాజుల వెంకటేశ్వర రావు వీధి నందు షుమారు **12** గృహముల వారు **25** సంవత్సరముల నుండి నివసించుచూ మున్సిపల్ కార్పోరేషన్ వారికి పన్నులు చెల్లించుచున్నారు. వారికి మున్సిపల్ కార్పోరేషన్ వారు యు.జి.డి. వాటర్ సప్లయి, రోడ్లు, డ్రైన్లు, స్ట్రీట్ లైట్స్ అన్ని రకముల సౌకర్యములు కలుగజేసినారు. కానీ వారి గృహములకు పట్టాల సౌకర్యము లేదు. భవిష్యత్తులో కూడా వారు నివసించుచున్న ప్రాంతం ఎవరికీ అవసరం లేనందున మరియు చుట్టు ప్రక్కల అంటే తూర్పు, పడమర, ఉత్తరం దక్షిణం గృహముల వారికి రిజిస్ట్రేషన్ సౌకర్యములు ఉన్నందున, **12** గృహముల వారికి కూడా పట్టాలు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**24/25-** **14**వ డివిజన్‌లోని చలపాటి సీతారామయ్య నగర్ నందు బందరు కాలువ కట్టకు కుడి ప్రక్కన సుమారు **28** గృహముల వారు గత **20** సంవత్సరములుగా చిన్న చిన్న గృహములు నిర్మించుకొని ఆటోనగర్ నందు రోజువారీ కూలీలుగా పనిచేయుచున్నారు. వారు నివసించుచున్న స్థలం దేవాదాయ శాఖ వారి శ్రీ వెంకటేశ్వర దేవస్థానం, విజయవాడ-**1** వారిదని, దేవస్థానం వారికి గతంలో చాగంటిపాటి విజయలక్ష్మి గారు విరాళముగా ఇచ్చినారని, కావున ఆ భూమి దేవస్థానమునకు చెందినదని, దేవాదాయ శాఖ వారు ఖాళీ చేయమని నోటీసులు ఇచ్చుచున్నందున సదరు స్థలం మున్సిపల్ రికార్డుల నందు కృష్ణా నది పోరంబోకుగా ఉన్నందున సదరు గృహముల వారికి ఇళ్ళ పట్టాలు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ ముసునూరి సుబ్బారావు, **2**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**25/26-** శ్రీనివాస నగర్ బ్యాంకు కాలనీలో గోళ్ళ నారాయణ రావు గారు తన తండ్రి జ్ఞాపకార్థం మొత్తము ఖర్చు భరించి పార్కును అభివృద్ధి చేసినారు.

కనుక కాలనీ వాసులందరూ ఏకాభిప్రాయంగా ఈ క్రింది పేరును సదరు పార్కుకు పెట్టవలసినదిగా కోరుచున్నాను. "GOLLA RADHA KRISHNA MURTHY (Comrade G.R.K) PARK".

26/27 - N.T.R. కాలనీలో వెటర్నరీ మరియు N.T.R. కాలనీవాసులందరూ కలసి సొంత నిధులతో లైబ్రరీ హాలు నిర్మాణం చేసినారు. రెండు కాలనీ వాసులందరూ కలిసి ఈ క్రింది పేరు పెట్టాలని తీర్మానించి కోరియున్నారు. ''మలినేని నాగేశ్వర రావు లైబ్రరీ హాలు, ఎన్.టి.ఆర్. కాలనీ''.

మలినేని రంగ ప్రసాద్ గారు తన తండ్రి జ్ఞాపకార్థం **8** లక్షల రూపాయలు సదరు లైబ్రరీ హాలు నిర్మాణం నిమిత్తం విరాళంగా ఇచ్చినారు. కావున, కాలనీల ప్రజలందరూ ఏకగ్రీవంగా సదరు పేరు పెట్టాలని కోరియున్నారు.

కావున, సదరు పేరును ఆమోదించి తీర్మానము చేయవలసినదిగా కోరుచున్నాను.

**27/28**- శ్రీనివాస నగర్ బ్యాంకు కాలనీ మెయిన్ రోడ్డునకు ''వీర కాకాని రోడ్డు'' గాను; రెండవ క్రాసు రోడ్డుకు ''రామినేని వెంకట నారాయణ రోడ్డు'' గాను మరియు వాటర్ ట్యాంకు రోడ్డుకు ''ఎన్.టి.ఆర్. రోడ్డు'' గాను నామకరణం చేయవలసినదిగా స్థానికులందరూ మరియు అసోసియేషన్ వారు కోరినందున సదరు పేర్లను పెట్టుటకు ఏకగ్రీవంగా ఆమోదించగలందులకు ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ మహదేవు అప్పాజీవారు, **38**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**28/29**- ఒన్-టౌన్ ప్రాంతములలో మెయిన్ అవుట్‌ఫాల్ డ్రైన్‌లు అయిన (**1.** గాంధీ హిల్ వద్ద నుండి వెహికల్ డిపో వరకు వెళ్ళే డ్రైన్, **2.** నైజాం గేటు అవుట్ ఫాల్ డ్రైన్) రెండింటినీ ఆధునీకరించి మరియు అవుట్ ఫాల్ డ్రెయిన్‌లను ఎప్పటికప్పుడు పూడికలు తీయడానికి తగు ఏర్పాట్లు చేయాలని, అత్యవసర సమయాలలో **1**వ డ్రైన్‌ను బి.ఆర్.పి. రోడ్డు ద్వారా గానీ, నెహ్రూ రోడ్డు ద్వారా గాని, డ్రైన్ డైవర్షన్ చేయడానికి తగు చర్యలు తీసుకొని ఒన్-టౌన్ ప్రాంత ప్రజలు ఇబ్బందికి గురికాకుండా అనారోగ్యాలబారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, **14**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**29/30**- బి.ఆర్.టి.ఎస్. ప్రాజెక్టును బస్టాండు దగ్గర నుండి **24, 23, 22, 16, 15, 14**వ డివిజన్ ఫీడర్ రోడ్డు ద్వారా రామలింగేశ్వర నగర్‌లోని పటమటలంకను కలుపుతూ ఉన్నటువంటి బ్రిడ్జి మీదుగా ఎన్.టి.ఆర్. సర్కిల్ నుంచి ఆటోనగర్ వరకు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ బోయి సత్యబాబు, **37**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**30/31**- **37**వ డివిజన్ గొల్లపాలెం గట్టు మహంతీపురం ప్రాంతములో వున్న అవుట్‌ఫాల్ డ్రైన్‌పై ఐరన్ మెష్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

<u>శ్రీమతి కాజా సరోజ, **19**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**31/32**- **19**వ డివిజన్‌లో డోర్నకల్ రోడ్డులో నరసింహ నాయుడు వీధి కార్నర్, ఫ్యామిలీ హాస్పిటల్ ప్రాంతము వద్ద సైడు డ్రెయిన్ పూర్తిగా దెబ్బతిన్నది. వర్షం నీరు ప్రవహించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున, వెంటనే సైడు డ్రైన్ నిర్మాణం పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**32/33**- **19**వ డివిజన్‌లో గోవిందరాజులు నాయుడు వీధి, దాసరి వారి వీధిలో భూగర్భ డ్రైనేజి పైపు లైన్లు నిర్మాణం పూర్తి అయినది. కావున రోడ్డుపై ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున, వెంటనే బి.టి. రోడ్లు నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**33/34**- సీతారాంపురం రామ్‌కో టింబర్ డిపో వెనుక తారు రోడ్డు పాడైనది. కావున, వెంటనే తారు రోడ్డు నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**34/35-** **19**వ డివిజన్ నందు హాస్పిటల్స్ మరియు విద్యాలయాలతోపాటు వ్యాపార కేంద్రంగా ఉండి నగరం మధ్య భాగంలో ఉండుట వలన పూర్తి ట్రాఫిక్ కూడలి ప్రాంతంగా ఉన్నది. డివిజన్ నందు ఈ క్రింది ప్రాంతాలలో లైటింగ్ పూర్తిగా సక్రమంగా లేకపోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుచున్నవి. కావున, ఈ క్రింది ప్రాంతాలలో ఉన్న కరెంట్ స్తంభాలకు యస్.వి.ల్యాంపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**1)** పాపయ్య వీధి, ఝాన్సీలక్ష్మి వీధి కార్నర్ స్తంభమునకు యస్.వి. ల్యాంప్స్.

**2)** దాసరి వారి వీధిలో యస్.వి.ల్యాంపు.

**3)** గోవిందరాజుల వీధిలో జంక్షను వద్ద యస్.వి.ల్యాంపు.

**4)** నరసింహనాయుడు వీధి జంక్షను వద్ద యస్.వి.ల్యాంపు.

**5)** బ్రహ్మానంద రెడ్డి నగర్ **4**వ సందు రోడ్డు కొండ ప్రాంత కార్నర్ స్తంభమునకు యస్.వి.ల్యాంపు.

మొత్తం **5** యస్.వి.ల్యాంపులు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**35/36-** **19**వ డివిజన్‌లో కడియాల వారి వీధి, చలమలవారి వీధులందు భుగర్భ డ్రైనేజి పైపు లైన్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగినది. అందువలన రోడ్లపై గోతులుపడి ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొను చున్నారు. కావున వెంటనే సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ ఎరుబోతు రమణారావు, **52**వ వార్డు; శ్రీ గోగుల రమణా రావు, **54**వ వార్డు; శ్రీ షేక్ కరీముల్లా, **33**వ వార్డు మరియు శ్రీ పత్తి నాగేశ్వర రావు, **28**వ వార్డు మెంబర్ గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన</u> :-

**36/37-** కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి ఖర్చు చేసిన పావలా వడ్డీ పథకం రూ.**2,57,699/-**లు రాష్ట్ర ప్రభుత్వం నుండి కార్పోరేషన్‌కు వెంటనే జమ చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, **53**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**37/38-** ఇటీవల కాలములో నగరంలో దోమలు విపరీతంగా పెరిగి ప్రజల కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. రాత్రి సమయంలోనే కాక పగలు కూడా వీటి బెడద ఎక్కువగా వుండి ప్రజలను అనారోగ్యంపాలు చేస్తున్నాయి. కనుక నగరంలో దోమల నివారణకు సత్వర చర్యలు తీసుకోవలసినదిగా, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమము వెంట వెంటనే నిర్వహించి దోమల నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదన.

**38/39-** నగరములో పలు ప్రాంతాలలో వున్న స్పీడ్ బ్రేకర్స్ రాత్రి సమయంలో కనిపించకపోవడం వలన వాహన చోదకులు పలు ప్రమాదాలకు గురౌతున్నారు. కనుక నగరములోని స్పీడ్ బ్రేకర్స్ అన్నింటికి 'మార్క్' వేసి ప్రమాదాల నివారణకు పూనుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదన.

<u>శ్రీ ముసునూరి సుబ్బారావు, **2**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**39/40-** **2**వ డివిజన్ గురునానక్ కాలనీలో రామాలయం వీధిలో గల ఇంటి నెం.**54-20-7/11**ఎ నుండి **54-20-3/4** వరకు గల వీధికి "G.R.RATHI STREET" అని పేరు పెట్టుటకు వీధిలోని వారందరూ ఏకగ్రీవంగా కోరినందున ఆమోదించి, తీర్మానము చేయవలసినదిగా కోరుచున్నాను.

<u>శ్రీమతి కోనేరు రమాదేవి, **9**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**40/41-** కార్పోరేషన్ పరిధిలో గల బెంజి కంపెనీ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించవలసినదిగా కోరుచూ తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వానికి నేషనల్ హైవే అధారిటీకి అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి పంపించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

41/42-అజిత్‌సింగ్ నగర్, ప్రకాష్ నగర్, శాంతి నగర్ ప్రాంతంలో దోమలు విపరీతంగా పెరిగినవి. ప్రజలు రాత్రులు నిద్ర లేక తీవ్ర అనారోగ్యానికి గురవుచున్నారు. కనుక దోమల నిర్మూలనకు ప్రత్యేకమైన చర్యలు తీసుకొన గలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

42/43- 60 సం.ములు దాటిన ప్రతి పేద మహిళకూ పెన్షన్ పథకాన్ని వర్తింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదన.

43/44- నగరంలో ఖాళీ స్థలాలకు పన్నులు వేసే ప్రక్రియలో భాగంగా చట్ట ప్రకారం వి.ఎల్.టి. ని విధించే పద్ధతినిఅమలు చేయాలని కోరుతూ ప్రతిపాదన.

44/45- ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'అభయ హస్తం' పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడంతోపాటు, వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళలందరకూ ఈ పథకం వర్తించేందుకు అవసరమైన చర్యలు తీసుకో వలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదన.

45/46- జె.యన్.యన్.యు.ఆర్.యం., పథకంలో భాగంగా రూ.152 కోట్ల వ్యయంతో నగరంలో బి.ఆర్.టి.ఎస్. ను అమలు చేయాలనే నిర్ణయంతో కమీషనరు గారు ది.2-2-09న మహాత్మాగాంధీ రోడ్డులో మునిసిపల్ గెస్టు హౌస్ నుండి పశువుల ఆసుపత్రి వరకు తాత్కాలిక బారికేడ్లు నిర్మించి, రవాణా, ఆర్.టి.సి., పోలీసు వగైరా అధికారుల సహకారంతో ప్రయోగాత్మకంగా బస్సులను నడిపి సాధక బాధకాలు, కలుగబోవు యిబ్బందులు వగైరాలను అధ్యయనం చేసినట్లుగా పత్రికా ముఖంగా చూశాం. ఆ ప్రకటన ఆధారంగా పరిశీలిస్తే, మన నగరం పెద్ద రోడ్లతో సహితం, దూర ప్రాంతం వేగవంతమైన, ప్రమాద రహిత ప్రయాణాలు సాధ్యం కావని, కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన డివైడర్లు, సెంట్రల్ లైటింగ్‌లాంటివి తొలగించటం ద్వారా జరిగే నష్టంతోపాటు, తిరిగి వాటి ఏర్పాట్లకు కోట్లాది రూపాయల వ్యయం కాగలదని (దానిని ఎవరు భరిస్తారు?) క్యారిడార్‌లోని సి.కె.రెడ్డి రోడ్డులో ప్రత్యేక క్యారిడార్ ఏర్పాటు సాధ్యం కాదని, రైల్వే ట్రాక్ రోడ్డును ఎన్.హెచ్.-5తో కలపటానికి రైవస్ కాల్వపై వంతెన లేక ఫ్లై ఓవరు నిర్మాణం విషయం యింత వరకు నిర్ధారణ కాకుండా, అన్ని రకాల ప్రయాణీకులకు యిబ్బంది కల్గించే బి.ఆర్.టి.ఎస్. - వందలాది కోట్ల రూపాయల వృధా వ్యయంతోపాటు, కార్పోరేషన్ రూ.46 కోట్లు భరించవలసి వుందని, అందుచేత తొందరపాటు అమలు, అన్ని వర్గాల ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యం, యితర ప్రయాణీకులకు, రవాణాకు పెద్ద ఆటంకం గానూ, ప్రమాదాలు మరింతగా పెరగటానికి గురిచేస్తుంది గనుక, నగరంలో బి.ఆర్.టి.ఎస్., అమలు విషయం పునరాలోచన, పునః పరిశీలన చేయాలని ప్రతిపాదన.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

46/47- విజయవాడ నగరపాలక సంస్థలో ''అభ్యుదయ హస్తం'' పథకం అమలుకు తగు చర్యలు తీసికొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

47/48- నగరపాలక సంస్థ వసూలు చేయుచున్న వి.ఎల్.టి., ప్రజలకు అధిక భారమై ఆందోళన చెందుతున్నారు. కనుక వి.ఎల్.టి. రద్దు చేయమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

48/49- కార్పోరేషన్ పరిధిలో గల కనకదుర్గమ్మ అమ్మవారి కొండ ప్రక్కన ఉన్న హైవే రోడ్డుకి ప్రత్యామ్నాయంగా వేరే రోడ్డుగాని లేదా ఫ్లై ఓవర్ బ్రిడ్జి గాని ఏర్పాటు చేయునట్లు తీర్మానముచేసి రాష్ట్ర ప్రభుత్వానికి, నేషనల్ హైవే అథారిటీకి అలాగే కేంద్ర ప్రభుత్వానికి పంపించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, 45వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

49/50– 45వ డివిజన్ నందు గల సిటీ కేబుల్ రోడ్డు అనగా ఫస్ట్ క్రాస్ రోడ్డునకు గతములో మల్లంపల్లి దుర్గారావు వీధిగా నామకరణము చేసినారు. దానిని ఇప్పుడు మల్లంపల్లి వారి వీధిగా పిలుచుచున్నందున, దీనిని పూర్తి పేరుతో అమలు జరుగునట్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

50/51– రానున్న వేసవిని గమనంలో వుంచుకొని మంచినీటి బోర్లు నిర్మించేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

51/52– రానున్న వేసవిని దృష్టిలో వుంచుకొని మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

52/53– ప్రస్తుత వేసవి సీజన్‌లోనైనా నగరంలో వున్న బి.టి. రోడ్లను పునః నిర్మించేందుకు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

53/54– అయిదవ నెంబర్ జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు ప్రధాన కూడళ్ళలో ''బ్లింకర్స్'' మరియు సిగ్నల్ లైట్లు నెలకొల్పేందుకు తక్షణం తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

54/55– డ్వాక్రా మహిళలకు దీపం పథకంలో భాగంగా గ్యాస్ కనెక్షన్ ఇచ్చేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కోరాడ రామ్మోహన రావు, 24వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

55/56– 24వ డివిజన్ ఫీడర్ రోడ్డు నుండి మసీదుకు వెళ్ళే రోడ్డునకు డోర్ నెం.41-23/5-12 నుండి 41-23/5-29 వరకు ఉన్న వీధికి ప్రజా సేవకులు ''కీ॥ శే॥ నూశెట్టి వెంకటేశ్వర రావు వీధి''గా నామకరణం చేయవలసినదిగా స్థానిక ప్రజల అభిప్రాయం ప్రకారం నిర్ణయించినందున ప్రతిపాదించడమైనది.

శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

56/57– 54వ డివిజన్ అజిత్‌సింగ్ నగర్ ప్రాంతములో నివశిస్తూ పేద ప్రజల కోసం ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ఎంతో శ్రమించిన మంచి మనిషి, నిస్వార్థ ప్రజా సేవకుడు, ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న వ్యక్తి శ్రీ కోలా భూషణం గారి పేరు గంగానమ్మ గుడి దగ్గర నుండి లెనిన్ సెంటర్ వరకు ''కోలా భూషణం వీధి''గా నామకరణం చేయవలసినదిగా ఈ ప్రాంత ప్రజలు కోరుచున్నారు. కనుక కోలా భూషణం వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

57/58– కార్పోరేషన్ పరిధిలో పెట్టుచున్న సెల్ టవర్స్ వారు లక్షలాది రూపాయలు వ్యాపారం చేసుకుంటుంటే కార్పోరేషన్‌కి ఒక్క పైసా కూడా టాక్స్ కట్టుట లేదు. కనుక ఈ విషయముపై చర్చించి కార్పోరేషన్‌కి ఆదాయం వచ్చునట్లు తీర్మానము చేయవలెను.

58/59– గురునానక్ రోడ్డు మాస్టర్ ప్లాన్ ప్రకారము 80 అడుగుల రోడ్డు చేయవలసి వున్నది. కానీ రోడ్డు మొదట కొంత భాగము 30 అడుగుల రోడ్డు మాత్రమే ఉన్నది. కనుక ఈ రోడ్డుకి అవసరమైన స్థలమును ఎక్వైర్‌చేసి రోడ్డుని 80 అడుగుల రోడ్డు చేయవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

59/60– నగరంలో ఇటీవల శివారు ప్రాంతమైన పాయకాపురంలోని పటేల్ నగర్‌లో నీటి కాలుష్యం వలన అతిసార వ్యాధి ప్రబలి కూరెళ్ళ కామాక్షి అనే మహిళ వ్యాధి లక్షణాలతో మృతి చెందినది. దీనికి నగరపాలక సంస్థ నైతిక బాధ్యత వహించి 2 లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇచ్చి మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

60/61– ఇగరంలో ఇటీవల ప్రబలిన అతిసార, డైయేరియా వ్యాధుల నివారణకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతున్నాను.

61/62– నగరంలో నీటి కాలుష్య నివారణకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

62/63– నగరంలో రక్షిత మంచినీటి సరఫరా పటిష్టతకు తగు చర్యలు తీసికొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ జల్లి విల్సన్, ఎం.ఎల్.సి., గారి ప్రతిపాదనలు :-

63/64– ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేయబడుతున్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రోడ్డు (సత్యన్నారాయణపురం రైల్వే ట్రాక్ రోడ్డు)ను మరింత శోభాయమానంగా చేయుటకు ఇరు వైపులా నీడనిచ్చు చెట్లను, అవసరమైన ట్రీ గార్డుల రక్షణతో రానున్న వర్షా కాలములో చేపట్టాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలను ఇప్పటి నుండే తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదన.

64/65– దాదాపు 400 సిటీ బస్సులు నగరంలో ఉదయం నుండి రాత్రి వరకు ప్రజల ప్రయాణానికి పనిచేస్తున్నాయి. ఆయా రూట్లలో వేలాది మంది స్త్రీలు, వృద్ధులు, పిల్లలు బస్సుల కొరకు వేచి వుండటం, యీ మండుటెండల్లో ఏ నీడా లేక, అలాగే వర్షా కాలములో వానలకు బస్సు షెల్టర్లు లేనందున తీవ్ర యిబ్బందులకు గురికావడం నిత్యం చూస్తున్నాం. ఇటువంటి దుస్థితిని తక్షణం తొలగించే బాధ్యత నగరపాలక సంస్థ మీద వుండని అంగీకరిస్తూ, తక్షణం అన్ని రూట్లలో ఆర్.టి.సి., పోలీస్, కార్పోరేషన్ ప్రతినిధులు సంయుక్తంగా సర్వేచేసి, ఎక్కడెక్కడ బస్సు షెల్టర్లు అవసరమో నిర్ధారణ చేసి, రానున్న రెండు నెలల కాలములో అవసరమైన అన్ని చోట్ల బస్సు షెల్టర్లు నిర్మించుటకు అత్యవసర చర్యలు చేపట్టాలని, అందుకవసరమైన నిధులను బడ్జెట్‌లో పొందుపరచాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కునుకు రాజశేఖర్, 42వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

65/66– హనుమాన్‌పేట నందు కారల్ మార్క్స్, ఎలక్ట్రికల్ సబ్–స్టేషన్ మధ్య ఉన్న ప్రాంతాన్ని రైఫిల్ అసోసియేషన్ వారికి ఏకపక్షముగా కేటాయించటాన్ని రద్దు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

66/67– విజయవాడ నగరములో తాత్కాలిక షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేయు వారు తమ తమ నిర్మాణాలను పటిష్టంగా నిర్మించకపోవుట వలన, అవి గాలులు వచ్చిన సందర్భములో పై కప్పుమీద ఉన్న రేకులు గాలికి ఎగసిపడి ప్రజలకు గాయాలగుట జరుగుచున్నందున, సదరు కట్టడాలపై అనుమతులు మంజూరు చేసేటప్పుడు అవి పటిష్టంగా ఉంటేనే అనుమతి ఇవ్వవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

67/68–నగరములో ప్రతి ఏటా అతిసార వ్యాధి ప్రభలి ప్రజలు చనిపోతున్నా, ప్రజారోగ్య శాఖాధికారులు శాశ్వత చర్యలు తీసుకోకపోవటం విచారకరం. భవిష్యత్తులోనైనా నివారణకు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహాదేవు అప్పాజీ రావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

68/69- నగరములో అన్ని డివిజన్‌లలో డ్వాక్రా గ్రూపు సంఘాలలో అర్హులైన వారికి పావలా వడ్డీని వెంటనే వర్తింపజేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

69/70- బిల్డింగ్ పీనలైజేషన్ (B.P.S) పథకంలో ఇంటి ప్లాన్స్ రెగ్యులరైజ్ చేయుటకు లబ్దిదారుల నుండి ఫీజులు వసూళ్ళు చేయటం జరిగినది. సదరు లబ్దిదారులకు ప్లాన్స్ వెంటనే మంజూరుచేసి ఇచ్చుటకు తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

70/71- అతి పురాతనమైన నగర ప్రజలందరికీ అవసరమైయున్న 24వ డివిజన్‌లోని స్మశాన వాటిక ''స్వర్గపురి'' సరైన ఆలనా పాలనా లేక అత్యంత అసహ్యాకరమైన అధ్వాన్న స్థితిలో వుండగా, దీని పునరుద్ధరణకు, అభివృద్ధికి లక్షలాది రూపాయల వ్యయంతో అందంగా ఆహ్లాదకరంగా అభివృద్ధిపరచి, కార్పోరేషన్‌కు ఎనలేని సేవచేసిన మొఘల్‌రాజపురం వాస్తవ్యులు శ్రీ వీరమాచినేని వెంకటేశ్వర ప్రసాద్ గారు ధన్యజీవులు - అభినందనీయులు.

ఆ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా, గ్రీనరీతో అవసరమైన అనేక సదుపాయాలతో, నీటి వనరులు, మృత దేహాల నిల్వకు ఆరు ఎ.సి. బాక్సులు, దహన సంస్కారాలకు వచ్చే వందలాది బంధువులు, అభిమానులకు విశ్రాంతికి అనువైన ఏర్పాట్లు, నిర్వహణా బాధ్యతలకు సహకరిస్తూ, తదితర అనేక సౌకర్యాలు స్వయంగా కల్పించారు. మిగిలిన ప్రాంతాన్ని కూడా అదే దీక్షతో బాగా అభివృద్ధిపరచి ''స్వర్గపురి'' ఒక మోడల్ స్మశాన వాటికగా రూపొందించాలని నగరపాలక సంస్థ కోరుతుంది.

ఇంతటి మహోపకారాన్ని అందించిన శ్రీ వీరమాచినేని వెంకటేశ్వర ప్రసాద్ గార్ని నగరపాలక సంస్థ ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాన్ని ఇచ్చి గౌరవించాలని ప్రతిపాదిస్తున్నాను.

71/72- జూన్ 12వ తేదీ నుంచి నగరంలోని పాఠశాలలు ప్రారంభిస్తున్నందున ( విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంది) యుద్ధ ప్రాతిపదికపై నగరపాలక సంస్థ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతున్నాను.

72/73- నగరంలో పర్యావరణాన్ని మెరుగుపర్చడానికి తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

73/74- గుణదలలోని 57 ఎకరాలలో నగరపాలక సంస్థ ఉద్యోగులకు, కార్మికులకు కేటాయించిన స్థలాల రిజిస్ట్రేషన్‌కు సత్వర చర్యలు చేపట్టవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

74/75- నగరపాలక సంస్థ పరిధిలోని అర్హులైన 'అభయ హస్తం' లబ్దిదారులను గుర్తించి, పథకాన్ని వేగవంతంగా అమలు పర్చవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

75/76- 60 సం.ములు దాటి, అర్హత కలిగిన ప్రతి పేద మహిళలకు వృద్ధాప్య పెన్షన్ పథకాన్ని వర్తింప చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదన.

76/77- నగరపాలక సంస్థలోని 'ప్రత్యేక కమిటీలు' ప్రాధాన్యత కోల్పోయి అలంకారప్రాయంగా మారాయి. ప్రజావసరాలను దృష్టిలో వుంచుకొని ఈ కమిటీలు సక్రమంగా ఫంక్షనింగ్ జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదన.

శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

77/78- రాష్ట్రంలో మునిసిపాలిటీలలో పనిచేసే ఉద్యోగస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ట్రెజరీ ద్వారా వేతనములు చెల్లించుటకు నిర్ణయించినది. అలాగే విజయవాడ కార్పోరేషన్‌లో పనిచేసే ఉద్యోగస్తులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని తీర్మానం చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

78/79- షుమారు 3 లక్షల జనాభా గల విద్యాధరపురం, భవానీపురం (గట్టు వెనుక) ప్రాంతములో రైతు బజారు ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి తాడి శకుంతల, 7వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

79/80- 7వ డివిజన్‌లోని పేద, మధ్య తరగతి వర్గాలకు పిల్లల చదువుల నిమిత్తం పాఠశాల అవసరం బాగా వున్నది. ప్రైవేటు విద్య విపరీతమైన ఖరీదైన విద్యగా మారిపోవటంతో కనీసం రూ.10,000/-లు లేనిదే ఒక సం.ము చదువు పూర్తి కావటం లేదు. కావున, రావిచెట్టు ప్రాంతములోని కార్పోరేషన్ స్కూల్స్‌లో 2006వ సం.ములో రెండు పార్కులు పెట్టియున్నాము. దానిలో పెద్ద స్థలంగా వున్న పార్కులో ప్రాథమిక పాఠశాలకు అనువుగా వున్నది. కావున, ప్రాథమిక పాఠశాల భవనం (సర్వ శిక్ష అబియాన్) శాంక్షన్ చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

80/81- 7వ డివిజన్ మొగల్‌రాజపురం బందెల దొడ్డి సెంటర్‌లో వున్న కార్పోరేషన్ స్థలంలో 15 - 20 సం.ముల నుండి యువకులు జిమ్ మరియు అంబేద్కర్ యువజన కమ్యూనిటీ హాలు కోరుకుని యున్నారు. ఆ ప్రాంతం దళిత వర్గాలు ఎక్కువగా వుండుట వలన వారి అభివృద్ధికి తప్పక కావాల్సిన ఈ రెండు కార్యక్రమాలను వెంటనే ఏర్పాటు చేయవల్సిందిగా ప్రతిపాదించటమైనది.

81/82- 7వ డివిజన్‌లోని బందెల దొడ్డి సెంటర్‌లో వున్న ఆయుర్వేద ఆస్పత్రిస్థానే కొండ ప్రాంతవాసులకు, ముఖ్యంగా మహిళలకు ప్రసూతి కేంద్రం కావాలని 2005లోనే ప్రపోజల్స్‌పెట్టి, 2006 బడ్జెట్‌లో 25 లక్షలు కేటాయించిననూ, దృష్టి పెట్టలేదు. 2007, 2008-09 బడ్జెట్‌లో దానిని 15 లక్షలుగా చూపినారు. దాదాపు విజయవాడ నగరములో ప్రసూతి కేంద్రం మరియు మహిళల ఆస్పత్రి అనేది మొగల్రాజపురం, ఏలూరు రోడ్డు, గుణదల ప్రాంతాల్లో లేనేలేదు. కావున, త్వరితగతిన ఈ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదన.

82/83- 7వ డివిజన్ మొగల్రాజపురం మధు గార్డెన్స్ సెంటర్‌లో గతంలో బస్టాప్‌లు వుండేవి. రోడ్లు వెడల్పు తరువాత రీ కనస్ట్రక్ట్ చేయలేదు. కాలేజీలు, వర్కింగ్ వుమెన్, షాపింగ్ సెంటర్‌లు ఎక్కువగా వున్న ప్రాంతం అవుట వల్ల, స్థలం కూడా ఏర్పాటుగా వుంది. కావున రెండు బస్టాప్‌లు కావలెనని ప్రతిపాదించుచున్నాను.

83/84- 7వ డివిజన్ కొండ ప్రాంతమయినందువలన నీటి సమస్య చాలా తీవ్రంగా వుంది. జనాబా కూడా విపరీతంగా వున్న ఈ డివిజన్‌లో పాత బోరింగ్‌లన్నీ చెడిపోయినవి. అందువల్ల ఒక 5 బోరింగ్‌లను శాంక్షన్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

84/85- 7వ డివిజన్ పరిధిలోని సున్నపు బట్టీల ప్రాంతములో వున్న సమాధుల ముందు స్థలం, (అమ్మ కళ్యాణ మంటపం ఎదురు స్థలం)లో ఎప్పటినుంచో చిరు వ్యాపారులు రక రకాల వ్యాపారాలు చేసుకొంటున్నారు. అయితే సమాధుల కమిటీ వారు, స్థానిక ప్రజల ఆలోచనల మేరకు అక్కడ కార్పోరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయవలసిందిగా, దాని వలన కార్పోరేషన్‌కు ఆదాయం, ట్రాఫిక్ సమస్య తీరుట మరియు ఒక క్రమమైన పద్ధతిలో వ్యాపార వ్యవహారాలు జరుగుటకు దోహదపడుతుందనీ, అవసరమనీ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి అన్నే ప్రసన్న, 4వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

85/86- డ్వాక్రా గ్రూప్స్ వలన నగర ప్రజలకు అనేక రకాలైన అభివృద్ధి పథకాలు అందుబాటులో వుండే విధంగా, మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పావలా (25 పైసలు) వడ్డీ రూపంలో దారిద్ర్య రేఖకు దిగువున వున్న వారికి కూడా అందుబాటులో వుండే విధంగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

86/87- రాష్ట్ర ప్రభుత్వముచే జారీ చేయబడిన జి.ఓ. నెం.116 ద్వారా నగరములో వివిధ శాఖలకు సంబంధించిన స్థలాల్లో అనేక సంవత్సరములుగా నివాసముంటున్న ప్రజలు క్రమబద్దీకరణకై దరఖాస్తు చేసుకున్న వారందరికీ సత్వర న్యాయం చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

87/88- విజయవాడ నగరములోనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

శ్రీ ఖాదర్, 27వ వార్డు మరియు శ్రీ మహదేవు అప్పాజీ రావు, 38వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన :-

88/89- విజయవాడ నగర పేద ప్రజలు బడుగు, బలహీన వర్గాల మరియు కార్మికుల అత్యవసర పరిస్థితులలో సహాయార్థం మేయరు గారు తమ వంతు సహాయము చేయు విధంగా ''మేయరు సహాయ నిధి''ని ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

శ్రీ ముసునూరు సుబ్బారావు, 2వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

89/90- శ్రీనివాస నగర్ బ్యాంకు కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాలుకు ''పరిటాల ఓంకార్'' నగరపాలక సంస్థ కమ్యూనిటీ హాలు - శ్రీనివాస నగర్ బ్యాంకు కాలనీ, విజయవాడ-520 008'' అని నామకరణం చేయవలసినది గా కమిటీ వారు ఏకగ్రీవముగా ఆమోదించి లెటర్ ఇచ్చినారు.

పరిటాల ఓంకార్ గారు తెలుగు, తమిళ మరియు కన్నడ భాషల సినిమాలలో నటించినారు. మంచి రచయిత. అంతే కాకుండా ఓంకార్ గారు కాలనీ నివాసి. ఇటీవల ఇతని మరణానంతరం తండ్రి పరిటాల దామోదర రావు గారు కుమారుడు పరిటాల ఓంకార్ గారి పేరు మీద సదరు కమ్యూనిటీ హాలు నిర్మాణము నిమిత్తము రూ.5,50,000/- (అక్షరాల అయిదు లక్షల యాభై వేల రూపాయలు) విరాళంగా ఇచ్చినారు.

కావున, కమిటీ వారు మరియు స్థానికులందరూ ఏకగ్రీవంగా ఆమోదించినందున పై తెల్పిన పేరును పెట్టుటకు కౌన్సిల్ వారు ఆమోదించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

ది.27-06-2009 శనివారము ఉదయం గం.10.30 ని.లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశమునకు కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

***

90/91- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రోజుకు 500 మెట్రిక్ టన్నుల చెత్తను మూసి వుంచిన డంపర్ బిన్స్‌లు డంపర్ వెహికల్స్ ద్వారా 225 మెట్రిక్ టన్నులు శ్రీరామ్ ఎనర్జీ ప్లాంటుకు, మరియు 20 మెట్రిక్ టన్నులు బయో మెధనైజేషన్ ప్లాంట్‌కు, 30 మెట్రిక్ టన్నులు వర్మి కంపోస్ట్ ప్లాంట్‌కు, 200 మెట్రిక్ టన్నులు పాతపాడు డంపింగ్ యార్డుకు (క్వారి పిట్‌లకు) తరలించుట జరిగినది. కానీ, విజయవాడ నగరపాలక సంస్థకు చెత్తను డంపింగ్ చేయుటకు స్థలము లేనందు వలన మరియు పాతపాడు డంపింగ్ యార్డుకు (క్వారి పిట్‌లకు) తరలించుటలో అనేక అభ్యంతరములు వచ్చుచున్నవి. . ప్రస్తుతము శ్రీ రామ్ ఎనర్జీ ప్లాంట్ గత డిసెంబర్, 2008 నుండి పనిచేయుట లేదు, మరియు పాతపాడు డంపింగ్ యార్డు (క్వారీ పిట్స్) సమస్య హైకోర్టులో వున్నందున విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చెత్తను తరలించుట చాలా కష్టతరముగా వున్నది. విజయవాడ నగరపాలక సంస్థకు చెత్త డంపింగ్ యార్డు స్వంత స్థలము లేదు. సుప్రీం కోర్టు ఆదేశముల ప్రకారము సైంటిఫిక్ డంపింగ్ యార్డు కావలసి యున్నది. కార్పోరేషన్ వారి స్థలములు ఇందుకు అనువుగా లేనందున సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్లింగ్ మరియు కంపోస్ట్ ప్లాంట్‌లు నిర్మించుటకు స్థలమును కొనుగోలు చేయవలసి యున్నది. జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. క్రింద మునిసిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పథకమునకు రూ.58.05 కోట్లు మంజూరు కాబడియున్నది. మరియు ఈ పథకములో శానిటరీ ల్యాండ్ ఫిల్లింగ్ మరియు కంపోస్ట్ ప్లాంట్ కొరకు స్వంత స్థలము కావలసి యున్నది. అందు పై వివిధ ప్రదేశములు పరిశీలించగా నివాస స్థలములకు దూరముగా సుమారు 5 కి.మీ.దూరముగా ఉన్న నున్న గ్రామ పరిధిలో 1/2 సర్వే నెంబరు నందు 100.34 ఎకరములు యం.ఆర్.ఓ. గారి సహకారముతో గుర్తించి కొనుగోలు చేయుటకు ది.19-12-08 న జిల్లా కలెక్టరు గారికి, సబ్ కలెక్టరు గారికి ప్రతిపాదనలు పంపడమైనది. 12th Finance లో శానిటరీ ల్యాండ్ ఫిల్లింగ్ కొరకు స్థలము కొనుగోలు చేయుటకు రూ. 5.00 కోట్లతో యాక్షన్ ప్లాన్ ప్రతిపాదనలు ది.07-01-09 న కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి పంపడమైనది. ది.18-01-09 న సబ్ కలెక్టర్ గారు స్థలము ఖరీదు సుమారు రూ. 9,01,50,000/- లు గా నిర్ణయించినారు. కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు 12th Finance యాక్షన్ ప్లాన్‌ను Roc..No -18706/2008 - H1, dt.21-01-09 న ఆమోదించినారు. 12th Finance నిధులు 2007-08 లో మొదటి విడత రూ. 2,30,05,000/- స్థలము కొనుగోలు చేయుటకు మంజూరు అయిన గ్రాంటును ఖజానాధికారికి జమ అయినది. మిగిలిన సొమ్ము రూ.6,71,45,000/- సంబంధించి మరియు యితర ప్రతిపాదనలు 12th Finance లో రూ.11,50,24,000/-లతో కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి యాక్షన్ ప్లాన్ పంపడమైనది. 12th Finance 2007-08 రెండవ విడత మరియు 2008 - 09 మొదటి మరియు రెండవ విడతల క్రింద విడుదల అయిన మొత్తము రూ.6,90,15,000/- కార్పోరేషన్ కు వచ్చిన గ్రాంటును కార్పోరేషన్ పి.డి. అకౌంట్ నందు జమ చేయబడినది.

కావున 12 వ పైనాన్స్ నిధులలో రూ.9,01,50,000/-లతో 100.34 ఎకరముల స్థలమును కొనుగోలు చేయుటకు సబ్ కలెక్టర్ వారి నిధులకు బదలాయించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వ్రాసిన ప్రియాంబులును ఉంచడమైనది. ( ఆర్.సి.వి1-12577/2007)

91/92- విజయవాడ నగరములో కృష్ణా నది మరియు బుడమేరు వరద బాధితుల పునరావాసము కొర్రకై భారత ప్రభుత్వమువారు జవహర్ లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధరణ పథకము (JNNURM) క్రింద మెదటి దశ నందు 15,000 గృహములు, మౌలిక సదుపాయములతో కలిపి అంచనా మొత్తము రూ 258.74 కోట్లు మంజూరు చేసియున్నారు. ఈ పథకములో నిర్మించు నివాస గృహమునకు రూ 1.32 లక్షలు అంచనా మొత్తముగా శాంక్షను చేసియున్నారు.

అదే విధముగా అభ్యంతరకరమైన ఆక్రమిత ప్రదేశములలో నివసించు వారి పునరావాసము కొరకై భారత ప్రభుత్వము వారు రెండవ దశ నందు అదనముగా 6752 గృహములను మౌలిక సదుపాయములో కలిపి అంచనా మొత్తము రూ 190.88 కోట్లకు మంజూరు చేసియున్నారు. ఈ పధకములో నిర్మించు నివాస గృహమునకు రూ 1.40 లక్షలు అంచనా విలువగా మంజూరు చేసియున్నారు.

పై రెండు దశల యందు మంజూరైన మొత్తములలో కేంద్ర ప్రభుత్వము వారు 50%, రాష్ట్ర ప్రభుత్వము వారు 20%, బ్యాంకులోను 20% మరియు లబ్దిదారులు 10% గాను భరించవలసియున్నది.

గృహ నిర్మాణ పనులను కాంట్రాక్టరులకు వివిధ దశలలో 2007-08 మరియు 2008-09 సంవత్సరపు స్టాండర్డ్సు రేటుల ప్రకారము ఎస్టిమేట్‌లు వేసి టెండర్లు పిలిచి అప్పగించడమైనది. సిమెంట్, స్టీలు రేట్లు శాంక్షన్ కాలమునకంటే పెరగడం వలన పనులకు ఆదనపు వ్యయము అయినది. శాంక్షన్ విలువ కంటే అగుచున్న ఈ ఆదనపు వ్యయము శాంక్షన్ కొరకు ప్రభుత్వము వారికి విన్నవించడమైనది. దీనికి ప్రభుత్వము వారు పరిశీలించి పెరిగిన ఆదనపు మొత్తమునకు vide G.O. Rt. No. 232 MA, Dt.11/02/2009 ద్వారా శాంక్షన్ ఇచ్చియున్నారు.

ప్రభుత్వ అమోదమును తెలిపిన మొత్తముల వివరములు.

| Revised | | | | | |
|---|---|---|---|---|---|
| Sl. No. | | Dwelling unit cost Rs. | Housing cost Rs. | Infrastru_ cture cost Rs. | Total Project Cost Rs. |
| Phase-I 1 | For 8216 Houses | 2,08,500/- | 297.62 | 75.93 | 373.55 |
| 2 | For 1152 Houses | 1,57,868/- | | | |
| 3 | For 5632 Houses | 1,92,000/- | | | |
| Phase-II | For 6752 Houses | 2,08,500/- | 140.78 | 107.91 | 248.69 |
| Total | 21752 Houses | | 438.40 | 183.84 | 622.24 |

ఈ మంజూరైన అదనపు మొత్తములో హౌసింగ్ కాంపోనెంట్ యొక్క మొత్తమును స్టేట్ మరియు లోకల్‌బాడి 50:50 నిష్పత్తిన మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యొక్క మొత్తమును 45:55 నిష్పత్తిలో భరించవలసి ఉండును. ఈ రివైజుడు మొత్తముల యొక్క ఫైనాన్స్ పేట్రన్ ఈక్రింది విధముగా ఉన్నవి.

| Revised Finance Pattern | | | | | |
|---|---|---|---|---|---|
| Sl. No. | | GOI Share | State share | ULB Share | Benf.Contbn & Bank Loan |
| Phase-I 1 | For 8216 Houses | 129.37 | 176.40 | 134.78 | 59.40 |
| 2 | For 1152 Houses | | | | |
| 3 | For 5632 Houses | | | | |
| Phase-II | For 6752 Houses | 91.68 | | | 30.61 |
| Total | 21752 Houses | 221.05 | 176.40 | 134.78 | 90.01 |

శాంక్షన్ అయిన అదనపు వ్యయము పై తగు నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. (Rc.EE6-125847/2008)

92/93- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు రవాణా, రోడ్డు మరియు భవనముల డిపార్ట్మెంట్ వారిచే తేది.30-01-2009న విడుదల చేసిన జి.ఓ.నెం.35ను కౌన్సిల్ వారి పరిశీలనకు ఉంచటమైనది. సదరు జి.ఓలో ఉదహరించబడిన కొన్ని ముఖ్యాంశములు.

1. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి పరిధిలో గల కార్పోరేషన్లకు స్థానిక సంస్థలు తదితర డిపార్టమెంట్లలో జరుగుచున్న రోడ్లు, భవన నిర్మాణము మరియు సివిల్ పనులకుగాను స్టీలు మరియు సిమెంటు ధరల సవరణను ప్రస్తుతము జరుగుచున్న జి.ఓ.నెం.94, T.R & B (R.I) డిపార్టమెంట్, తేది.16-04-2008. జి.ఓ ననుసరించి చేయవలెను.
2. బిల్డింగ్ పనులలో మిగిలిన పనులకు అనగా నీటి సరఫరా, శానిటరి మరియు ఎలక్ట్రికల్, లేబర్ చార్జీలు మరియు మిషన్ చార్జీల ధరల సవరణను ప్రస్తుతము జరుగుచున్న పనులపై ఎప్పటికప్పుడు ఎస్.ఎస్.ఆర్ కమిటి వారు మార్చే రేట్లకు అనుగుణంగా అంచనా రేట్లను మార్చుకొనవచ్చునసియు తదనుగుణంగా ఎస్టిమేట్ కాంట్రాక్ట్ వాల్యును సవరించుకొనుటకు జి.ఓ ద్వారా అనుమతి ఇవ్వబడినది.

పైన తెలిపిన గవర్నమెంట్ వారి ఉత్తర్వులను అమలు జరుపుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది. (Rc.EE6-125847-(1) / 2008)

93/94- నగరపాలక సంస్థ, విజయవాడ వారి ఆధ్వర్యములో నిర్వహించబడుచున్న టి.వి.రాఘవయ్య మరియు డా.బి.ఆర్.అంబేద్కర్ పార్కును మరియు కొత్త వంతెన నుండి, అల్లూరి సీతామరాజు వంతెన వరకు వున్న రైవస్ కాల్వ కుడి గట్టుపైన వున్న స్థలమును పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యముతో (PPP) బిల్డ్, ఆపరేట్ మరియు ట్రాన్స్ఫర్ (B.O.T) పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ ఎకో-థీమ్ పార్కుగా అభివృద్ధి చేయు విషయమును కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.

టి.వి.రాఘవయ్య మరియు డా.బి.ఆర్.అంబేద్కర్ పార్కు బందరు కాల్వ రెండు గట్లపై అనగా యం.జి.రోడ్డు వైపు మరియు ఎన్.హెచ్-5 రోడ్డు వైపు వైర్ సస్పెన్షన్ బ్రిడ్జి ద్వారా కలుపబడి మొత్తం 2.87 ఎకరాలలో విస్తరించి వున్నది. అదే విధముగా రైవస్ కాల్వ కుడి గట్టుపై కొత్త వంతెన నుండి సీతారామరాజు వంతెనల మధ్య వున్న స్థలము 2.00 ఎకరములలో విస్తరించి వున్నది. ఈ పార్కు స్థలములు నగరములోని ప్రధాన వ్యాపార కూడళ్ళకు అతి దగ్గరలో వుండి ప్రజలకు అందుబాటులో ఉండుటచే, ఈ పార్కులను కొన్ని నూతన ఆలోచనలతో ఎకో-థీమ్ పార్కులుగా అభివృది చేసినచో ఒక మంచి ఆట విడుపు స్థలములుగా ప్రజలకు ఉపయోగపడుచూ, నగరపాలక సంస్థకు మంచి ఆదాయ వనరులుగా ఉండగలవను ఆలోచనతో, నగరపాలక సంస్థకు అదనపు ఖర్చు లేకుండా, అధిక ఆదాయంతో వచ్చు విధముగా ఆ పార్కులను పి.పి.పి.ద్వారా బి.ఓ.టి.పద్ధతిలో అభివృద్ధి పరచుటకు సరైన వ్యాపార నమూనా ఇచ్చుటకు ఆసక్తి వ్యక్తీకరణ కొరకు నోటీసు జారీ చేయడమైనది.

ఈ నోటీసుకు ఈ క్రింది (4) పార్టీల నుండి రాఘవయ్య అంబేద్కర్ పార్కునకు మాత్రమే ఆసక్తి వ్యక్తీకరణ ప్రతిపాదనలు అందినవి.

1. మెస్సర్స్: LEPL ప్రాజెక్ట్స్ లిమిటెడ్, బంజారా హిల్స్, హైదరాబాద్.
2. మెస్సర్స్: వైభవ్ ఎంపైర్ప్రై. లిమిటెడ్, ద్వారకా నగర్, విశాఖపట్నం.
3. మెస్సర్స్: తిరుమల తిరుపతి గ్లోబల్ ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్.
4. మెస్సర్స్: ABS ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (ఇండియా)ప్రై.లిమిటెడ్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్.

వారి ప్రతిపాదనలను ఈ వ్యవహారమునకు సలహాదారుగా వ్యవహరిస్తున్న APITCO, హైదరాబాద్ వారికి పంపగా, వారి నలుగురి ఆసక్తి వ్యక్తీకరణ ప్రతిపాదనలను ఆమోదించుచూ, ఎకో థీమ్ పార్కు అభివృద్ధికి వారి యొక్క వ్యాపార నమూనాలను సమర్పించుటకు ప్రతిపాదనలు కోరు చిత్తు దస్తావేజులను (డ్రాఫ్ట్ ఆర్.ఎఫ్.పి.డాక్యుమెంట్) తయారు చేసి APITCO, హైదరాబాద్ వారు పంపియున్నారు.

కనుక ఈ రాఘవయ్య-అంబేద్కర్ పార్కు మరియు రైవస్ కాల్వ కుడి గట్టుపై కొత్త వంతెన నుండి అల్లూరి సీతారామరాజు వంతెన వరకు వున్న స్థలములను ఎకో థీమ్ పార్కులుగా పి.పి.పి. ద్వారా బి.ఓ.టి.పద్ధతిలో అభివృద్ధి చేయుటకు తగు నిర్ణయమునకు కౌన్సిల్ ముందు ఉంచడమైనది. (Rc.H1-132645/2008)

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

94/95- బుడమేరు ముంపు నివారణా చర్యలు చేపడుతూ, బుడమేరు కరకట్టపై తొలగించే నివాసస్తులకి తక్షణమే జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. ఇళ్ళు కేటాయించి అప్పగించుటకు తగు చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

95/96- జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. మరియు ఇతర గ్రాంట్ల బకాయిలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు తక్షణమే విజయవాడ నగరపాలక సంస్థకు విడుదల చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

96/97-జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. ఇళ్ళను త్వరగా పూర్తి చేసి అన్ని మౌళిక సౌకర్యాలు కల్పించి నగరంలో తాత్కాలిక పునరావాసం కల్పించబడిన వారందరికీ వెంటనే కేటాయించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

97/98- వర్షా కాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా తగు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

98/99- నగరపాలక సంస్థ పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు మరియు మౌళిక సదుపాయాలు కల్పించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ డి.వి.రమణ బాబు, 31వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

99/100- 31వ డివిజన్ కె.యల్.రావు నగర్ ఏరియాలోని సిండికేటు బ్యాంక్ కాలనీలో సుమారు 300 చ.గల ఖాళీ స్థలమునకు చుట్టూరా ప్రహరి గోడ నిర్మించి వున్నారు. సదరు సిండికేటు బ్యాంక్ కాలనీ కామన్ సైట్‌లో కళ్యాణ మండపము నిర్మించిన యెడల పేద, మధ్య తరగతి ప్రజలు వివాహాది శుభకార్యాలకు, చిన్న చిన్న మీటింగులకు మరియు కార్పోరేషన్ నిర్వహించే పలు కార్య క్రమాలకు ఎంతో ఉపయోగకరముగా వుంటుంది.

కావున సదరు సిండికేటు బ్యాంక్ కాలనీలో వున్న కామన్ సైటులో కళ్యాణ మండపము నిర్మించు నిమిత్తం జనరల్ బడ్జెట్ నుండి నిధులు కేటాయించుటకుగాను ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

100/101- 36వ డివిజన్ పించేపేట ప్రాంతంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో వున్న సామూహిక మరుగుదొడ్లు ప్రస్తుతం నిరుపయోగంగా వున్నాయి. దీంతో ఇక్కడ వాతావరణం అపరిశుభ్రంగా మారి అనారోగ్య వాతావరణం ఏర్పడేందుకు నిలయంగా మారింది. కావున వాటిని వెంటనే తొలిగించి, ఆ ప్రదేశాన్ని మెరక చేయించాలని కోరుతున్నాము.

అదే విధంగా ఈ కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో చాలా ఖాళీ స్థలం వున్నది. ఈ స్థలములో కార్పోరేషన్ స్కూల్ నిర్మాణం చేపడితే ఇక్కడి ప్రజలకు ఉపయోగం జరుగుతుంది. ఈ ప్రాంతంలో దాదాపుగా అన్ని కుటుంబాలు పేదరికంలో వున్నాయి. రోజు వారి పనులు చేసుకుని జీవనం సాగించేవారు. ఈ పేదలు తమ పిల్లలకు ప్రైవేటు స్కూల్స్‌లో విద్యను చెప్పించలేక పోతున్నారు. ఫీజులు భరించలేక పిల్లల్ని చదువులకు దూరం చేసే ప్రమాదం ఇక్కడ వుంది. కార్పోరేషన్ స్కూల్ లేక పోవటంతో మరింత మంది విద్యకు దూరం అవుతున్నారు. కావున ఈ ప్రాంతంలో కార్పోరేషన్ స్కూల్ నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

101/102- 36వ డివిజన్ బిల్ కలెక్టరు ఆఫీసు చాలా చిన్నదిగా వున్నది. దాని ప్రక్కన 60 గజముల ఖాళీ స్థలము వున్నది. ఆ స్థలం కబ్జాకు గురి అగుచున్నందున, ఈ మధ్యనే ఆ స్థలములో పూరి పాకలు వేసినారు. దానిని కార్పోరేషన్ అధికారులు తొలిగించటం జరిగినది. మళ్ళీ కబ్జాకు గురి కాకుండా వెంటనే కార్పోరేషన్ తరపున బిల్ కలెక్టరు కార్యాలయము మరియు పైన రీడింగ్ రూమ్ నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

102/103- 36వ డివిజన్ పించేపేట ప్రాంతము అంతయూ చిన్న వర్షమునకు కాలువలు పొంగి రోడ్లు అన్నియు జలమయము అగుచున్నవి. రోడ్లు పూర్తిగా మునిగిపోవుచున్నవి. వర్షము వచ్చినప్పుడు, ప్రభుత్వ పాఠశాలలు, వ్యాపార సంస్థలు మూసుకొనవలసి వస్తుంది. నైజాంగేటు వద్ద వున్న పెద్ద డ్రైయిన్ పూడిక తీయించి నీరు ప్రవహించే ఏర్పాట్లు చేసి, రోడ్లపై నీరు నిలువ ఉండకుండా తగిన చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదన.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

103/104-నగరంలో మూసివేసిన మలేరియా పరీక్షా కేంద్రాలన్ని తెరిపించవలసిందిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

104/105- షేక్ రాజా సాహెబ్ ప్రసూతి కేంద్రములో అల్ట్రా స్కానింగ్ మిషన్‌ను వెంటనే ప్రారభించవలసిందిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

105/106-షేక్ రాజా సాహెబ్ ప్రసూతి వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు శస్త్ర చికిత్స చేయుటకు అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

106/107-గొల్లపాలెంగట్టు, జెండా చెట్టు నుండి లంకే పాండు ఇంటి వరకు వున్న అడ్డ రోడ్డును సి.సి. రిటైనింగ్ వాల్స్‌గా నిర్మాణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి మురిపాల సత్యవతి, 58వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

107/108-58వ డివిజన్ రాధా నగర్ పాయకాపురం చెరువు స్థలం ప్రాంతంలో కమ్యూనిటీ హాలు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున ఆ స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవల్సినదిగా ప్రతిపాదించుచున్నాను.

108/109- 58వ డివిజన్ రాజీవ్ నగర్ హాస్పిటల్‌లో రోజుకు 200 మంది పేషెంట్లు వస్తారు. అక్కడ ఎక్స్‌రే పరికరములు వున్నాయి కాని ఆపరేటర్ లేరు. కావున ఆపరేటర్ నియమించి పరికరములు వాడుకలోనికి తీసుకురావటానికి తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

109/110- 58వ డివిజన్ వడ్డెర కాలనీలో నీటి సమస్య తీవ్రముగా వున్నది. రాజీవ్ నగర్ వాటర్ ట్యాంక్ నుండి వడ్డెర కాలనీకి పెద్ద పైపు లైను వేయించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

110/111- బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (B.P.S)పై హై కోర్టు తీర్పు వెలువడించిన నేపద్యంలో గతంలో దరఖాస్తు చేయనివారికి తాజాగా దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పిస్తూ తగు ఉత్తర్వులు యివ్వవలసినదిగా రాష్ట్ర ప్రభుతాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

111/112- నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో నిర్వహణ పనులను మరియు నిర్మాణ పనులలోను పనిచేయుచున్న ఉద్యోగ కార్మికులకు, కాంట్రాక్టు తదితర కార్మికులకు తగు రక్షణ ఏర్పాట్లు చేయుటకు, ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు గైకొనుటకు మరియు ప్రమాదాలలో చనిపోయిన వారికి, గాయపడిన వారికి తగు ఆర్థిక, వైద్య సౌకర్యాల కల్పనకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

112/113- సత్యనారాయణపురం రైల్వే ట్రాక్ తొలగించి అభివృద్ధిపరచిన రోడ్డు (BRTS రోడ్డు) ను పూర్తి వినియోగంలోనికి తీసుకొనుటకు తగు చర్యలు చేపట్టాలని మరియు నగర పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలుగకుండా BRTS విధానంలో తగు మార్పులు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

113/114- విజయవాడ నగరంలో ప్రాణాంతక స్వైన్ ఫ్లూ వ్యాధి ప్రబలకుండా తగు నివారణ చర్యలు చేపట్టవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

114/115- జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. పథకం క్రింద మంజూరైన పనుల నిర్వహణకు 2005లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "నిధుల సమ కూర్పు" అంశంపై 11వ పేజీలో ఇలా నిర్దేశించారు.

I. నలభై లక్షలకు పైగా జనభాగల నగరాలకు:

| | |
|---|---|
| కేంద్ర ప్రభుత్వం వాటా | - 35% |
| రాష్ట్ర ప్రభుత్వం వాటా | - 15% |
| ఆయా స్థానిక సంస్థల వాటా | - 50% |

అలాగే, II. పది లక్షలకు మించి 40 లక్షలలోపు జనాభా గల నగరాలకు:

| | |
|---|---|
| కేంద్ర ప్రభుత్వం వాటా | - 50% |
| రాష్ట్ర ప్రభుత్వం వాటా | - 20% |
| ఆయా స్థానిక సంస్థల వాటా | - 30% |

పై నిష్పత్తిలోనే గత 3 సంవత్సరములుగా విడుదలైన గ్రాంట్స్ సుమారు కోట్ల రూపాయాలను విజయవాడ నగరపాలక సంస్థకు మంజూరు చేశారు. కాని ఆశ్చర్యకరమైన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటా 20%ను 2%కు తగ్గించుకొని, 18% అప్పుగా యివ్వాలనే ఆలోచన ఉన్నట్లు నిష్పత్తిని తక్షణం అమలు జరుపనున్నట్లు అత్యంత విశ్వసనీయమైన పత్రికలో

ది.18-06-2009న వెల్లడించింది. ఇదే వాస్తవమైతే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కేంద్ర ప్రభుత్వం నిర్ధేశించిన దానికి పూర్తిగా విరుద్ధం. స్థానిక సంస్థలకు తట్టుకోలేని మరింత ఆర్థిక భారం కానుంది.

2000 నుండి 2005 వరకు రాష్ట్ర ప్రభుత్వం ఏక పక్షంగా, నిరంకుశంగా మన నగరపాలక సంస్థకు రావలసిన సాంప్రదాయ గ్రాంట్స్ 1వ, 2వ, 3వ ఆర్థిక కమీషన్ సిఫారసుల వలన రావలసిన గ్రాంట్స్, 10, 11, 12వ కేంద్ర ఫైనాన్స్ కమీషన్ గ్రాంట్స్ మొత్తంగా 157 కోట్లు నగరపాలక సంస్థకు చెల్లించాలి. నగరపాలక సంస్థ ఆర్థిక ఇబ్బందులకు రుణాల బారిన పడిందని, తక్షణమే నిధులు విడుదల చేయాలని ది.30-01-2006న కౌన్సిల్ ఏక గ్రీవంగా చేసిన తీర్మానానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పందనలేదు. నగరపాలక సంస్థ ఈ విధంగా ఆర్థిక సంక్షోభానికి గురికావడం దురదృష్టకరం.

పై నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మేయరు గారి నాయకత్వాన అఖిలపక్ష ప్రతినిధి వర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. డా.వై.యస్.రాజశేఖర రెడ్డి గార్ని, పురపాలక శాఖామత్యులు గౌ. ఆనం రామనారాయణ రెడ్డి గార్ని కలసి నిధుల మంజూరుకు వత్తిడి తెచ్చేందుగాను మేయరు గారు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

115/116- అర్బన్ స్థానిక సంస్థల ఆదాయాలు పరిమితంగా ఉండగా, వ్యయాలు పెరుగుతుండటంతో కనీస పౌర వసతులు కల్పించుటకుగాని, అభివృద్ధి పనులకుగాని, నిధులు లేక స్థానిక సంస్థలు పలు విమర్శలకు గురి అవుతున్న నేపధ్యంలో దీర్ఘ కాలంగా మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలు తమ ఉద్యోగ సిబ్బంది జీత భత్యాలు, ఫెన్షన్ల చెల్లింపును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని కోరగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ది.01-04-2009 నుండి మునిసిపల్ ఉద్యోగులు, సిబ్బంది జీతాలు 350 కోట్లు మేరకు ప్రభుత్వం ట్రెజరీ ద్వారా చెల్లించడం ముదావహం.

అయితే హైదరాబాదు, విశాఖపట్నం నగరపాలక సంస్థలతోపాటు విజయవాడను ఈ నిర్ణయం నుండి మినహాయించడం పట్ల అసంతృప్తిని తెలియచేస్తున్నాము. అందుచేత రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగుల, సిబ్బంది జీత భత్యాలను, ఫెన్షన్లను చెల్లింపు బాధ్యతలను చేపట్టాలని అందుకు తగు ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కోరుతూ తీర్మానించడమైనది.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మరియు శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు, 6వ వార్డు మెంబరు గార్ల ప్రతిపాదన:-</u>

116/117- నగరంలో 5, 6 డివిజన్ల మధ్య గల ఉత్తరం వైపు కారల్‌మార్క్స్ రోడ్డు, పడమర వైపు చంద్ర రాజేశ్వరరావు రోడ్డు మధ్య గల (B.S.N.L.భవనం ఎదురు) అర్బన్ ల్యాండ్ సీలింగులో గల షుమారు 4 ఎకరాల ప్రైవేటు భూమిని ప్రభుత్వం ద్వారా సేకరించుటకు, ఆదర్శవంతమైన, బహుళ ప్రయోజనకరమైన కార్పోరేషన్ కల్చరల్ సెంటర్‌ను దిగువ విభాగాలతో ఏర్పాటు చేయుటకున్నూ,

1. పార్కు, మ్యూజికల్ ఫౌంటైన్; 2. ఆడిటోరియం; 3. ఈత కొలను; 4. మహిళలు, బాలల వికాస కేంద్రం, ఆటల పరికరాలు; 5. జిమ్నాజియం; 6. ఆరోగ్య కేంద్రం.

పై వసతులున్న 4, 5, 6, 7, 19, 21వ డివిజన్లలోని లక్షల మంది జనాభా గల ప్రాంతములో ప్రజల వినోద, విజ్ఞాన కేంద్రంగా, బహు ముఖ ప్రయోజనకారిగా ఉండగలదని, అందుకయ్యే వ్యయాన్ని 2009-2010 సవరించిన ( రివైజ్డ్ బడ్జెట్ )లో పొందుపరచాలని, దీనికి అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి తాడి శకుంతల, 7వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

117/118- 2008 మే నెలలో 47వ డివిజన్‌లోని మునిసిపల్ పాఠశాల శ్రీ రాఘవ నారాయణ శాస్త్రి యు.పి.స్కూల్‌ని నేను, 7వ డివిజన్‌లో మున్సిపల్ పాఠశాల లేదు, పైగా పేద, బడుగు వర్గాలకు ఎంతో అవసరం అని కోరి, కమీషనరు గార్కి చూపటం జరిగింది. 2008 ఆగష్టు, 23న, 7వ డివిజన్‌కు పాఠశాల కేటాయిస్తూ కౌన్సిల్ తీర్మానము జరిగింది. యిప్పటికీ నేను ఎన్నోసార్లు రిప్రజెంట్ చేశాను. స్థానిక ప్రజలు కమీషనరు గార్ని కలసి, అనేక వందల సంతకాలతో మెమొరాండములు సమర్పించినారు. ఎడ్యుకేషన్ సెక్షన్ వారు కూడా అక్కడ పాఠశాల అవసరాన్ని తెలియజేశారు - కానీ యింత వరకు ప్రశాంతి ఎలిమెంటరీలో వున్న ఆ పాఠశాలను ఎందుకు 7వ డివిజన్‌కు తరలించలేదు. వెంటనే తరలించమని ప్రతిపాదన.

118/119- 7వ డివిజన్‌లోని అంజమ్మ వీధిలో గల కార్పోరేషన్ స్థలంలో కొంత భాగాన్ని వాస్తురీత్యా కోరిన మీదట శ్రీ వీరమాచినేని నాని గారికి కేటాయించుట, దాని బదులు మిగిలిన 70 గజాలలో అప్పటి కమీషనరు గారిని, నేను స్థానిక మహిళలల కార్యక్రమాలకు సెంటర్‌గా కోరినమీదట బిల్డింగ్ కట్టించుట 2007లోనే పూర్తయినా ఇంత వరకూ ఆ బిల్డింగ్‌ను కార్పోరేషన్‌కు అప్పజెప్పకపోవుట, అక్కడ ఏ కార్యక్రమం నిర్వహించాలో నిర్ణయించడాన్ని కౌన్సిల్‌లో పెట్టాలని ప్రతిపాదన.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

119/120- 37వ డివిజన్ నందు ఈ క్రింది పేర్కొన్న ప్రాంతములలో విద్యుత్తు స్థంభములు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

1. గొల్లపాలెంగట్టు RCM వెనుక, డోర్ నెంబరు: 6-13/2-1 వద్ద.
2. నూకాలమ్మ గుడి వీధి, డోర్ నెంబరు: 6-13/2-62 ఎదురుగా
3. కొయ్య పాపారావు యింటి వీధి, డోర్ నెంబరు: 6-13/2-82 రామారావు యింటి వద్ద.
4. చిల్లా దాసు యింటి వీధి, డోర్ నెంబరు: 6-13/3-84 రామారావు యింటి వద్ద.
5. జెండా చెట్టు ఏరియా - ఒడుగు శివ యింటి రోడ్డులో.
6. వాటర్ ట్యాంకు ఏరియా, డోర్ నెం.6-13/3-88 జి. బుచ్చులు యింటి వద్ద.
7. మహంతీపురం జాడా పాపయ్య వీధి, డోర్ నెంబరు:7-5-52 వద్ద.

120/121- 37వ డివిజన్ గొల్లపాలెంగట్టు జెండా చెట్టు ఏరియా నందు పేదల ప్రయోజనార్థం కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

121/122- దశాబ్దాలుగా నగరపాలక సంస్థ తరపున, నగరపాలక సంస్థ కొరకు రాష్ట్ర ప్రభుత్వం వసూలుచేసి ప్రతి 3 నెలల కొకసారి నగరపాలక సంస్థకు గ్రాంట్స్‌గా విడుదల చేయవలసిన సంప్రదాయ గ్రాంట్స్ - వినోదపు పన్ను, వృత్తి పన్ను, తలసరి పన్ను వగైరాలను గత సంవత్సర కాలముగా దాదాపు 25 కోట్ల రూపాయలు నిలుపుదల చేయటంపట్ల నిరసన తెలియచేస్తూ ప్రతిపాదించటమైనది.

శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

122/123- ది.21-6-08 కౌన్సిల్‌లో చేసిన తీర్మానము నెం.168 అమలుకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను ఆదేశిస్తూ తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించటమైనది.

123/124- ప్రతి సంవత్సరము వందలాది పనులకు (క్యాపిటల్) నిధులు కేటాయిస్తూ కౌన్సిల్‌లో తీర్మానిస్తున్నాము. గత నాలుగేండ్ల అనుభవాన్ని పరిశీలించితే అధికారులకు ఇష్టమైన పనులు అమలు జరుపుతూ, కొన్ని పనులను పూర్తిగా విస్మరిస్తున్నారు.

అలా కాకుండా కేటాయింపులు చేయబడి అన్ని పనులు సక్రమంగా సకాలంలో అమలు జరుగున్నాయో! లేదో ! నిర్ణీత వ్యవధిలో సమీక్షించే యంత్రాంగం ఉంటేనే లోటుపాట్లు లేకుండా అన్ని పనులకు న్యాయం జరుగుతుంది. దీనికిగాను బడ్జెట్‌లో కేటాయించబడిన అన్ని క్యాపిటల్ పనులకు వివిధ అంశాల వారీగా జాబితా తయారు చేయాలి. మేయరు గారి అధ్యక్షతన ప్రతి 3 మాసాల కొకసారి పనుల అమలు పురోగతిని పరిశీలించాలి. ఈ విధంగా నగర వ్యాప్తంగా జరుగుతున్న పనుల పురోగతిని అవగాహన చేసుకొనేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేయటానికి వీలవుతుంది. ఈ సమీక్ష సమావేశంలో మేయరు, డిప్యూటీ మేయరు, వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్స్, స్థాయీ సంఘాధ్యక్షులు, ప్రత్యేక కమిటీ ఛైర్మన్లు, సంబంధిత అధికారులు పాల్గొనాలని, సక్రమంగా అమలు జరిపేందుకు మేయరు గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

124/125- నగరపాలక సంస్థలోని స్కూల్స్‌లో పనిచేస్తున్న పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్స్‌కి ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు కాకుండా G.O.Ms.No.179 ప్రకారం రూ.1298/-లు నెల వేతనంగా ఇవ్వవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

125/126- కృష్ణలంక ప్రాంతములో గల 22, 16, 15, డివిజన్స్‌లో యు.జి.డి.పూర్తి అయిన ప్రాంతములో నోటీసులు ఇవ్వటం జరిగినది. దానిలో రోడ్డు కట్టింగ్ ఛార్జెస్ రూ.2500/-లుగా ఇవ్వడం జరిగింది. కానీ 22, 23, 24 ప్రాంతంలో రోడ్డు కటింగ్ ఛార్జెస్ రూ.1525/-లుగాను చేయడం జరిగింది. కావున రాణిగారితోట ప్రాంతం కూడా Slum క్రింద ఉన్నందున, రాణిగారి తోటనందు కూడా రూ.1525/-లుగా చేయవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మరియు శ్రీమతి పి.దుర్గా భవాని, 53వ వార్డు మెంబరు గార్ల ప్రతిపాదన:-

126/127- బుడమేరు కరకట్టలకు సంబంధించి, ది.24-11-2006న విజయవాడ నగర కౌన్సిల్ చేసిన తీర్మానాలు 372, 374 మరియు 381 అమలుకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ కోరాడ రామ్మోహన రావు, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

127/128- 24వ డివిజన్ కృష్ణా కరకట్ట, సాయిబాబా గుడి ప్రాంతములో వున్న సిమెంటు రోడ్డును మిగిలిన ప్రాంతము వరకు పొడిగించి ఏర్పాటు చేస్తూ, పాడైన మెట్లు కూడా వెంటనే రిపేర్లు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

* * *

128/129-కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగరపాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్‌యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరు గారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరపున మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచూ, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్థిక సంస్థలతో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదం పొందిన తరువాత అమలు చేయుటకు తీర్మానించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజూరు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజూరు కాబడినవి.

కేంద్ర ప్రభుత్వ సూచనల ప్రకారము రాష్ట్ర ప్రభుత్వమువారు జి.వో.యం.యస్.నెం.394MA (UBS) తేది.27-7-2006 నందు JNNURM పథకము క్రింద State Level Nodal Agency (SLNA) ను ఏర్పాటు చేయుచూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు విడుదల చేయు నిధులు కొంత భాగముతో రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేసి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల వారు విడుదల చేయు నిధులను గ్రాంట్-కమ్-లోన్ క్రింద స్థానిక సంస్థలకు విడుదల చేయుటకు నిర్ణయించినారు. ఇందులోని అప్పు భాగముకు 7.50% శాతము వడ్డీతో 15-20 సం.లలో తిరిగి చెల్లించవలసియున్నది. మరియు మొదటి 3-5 సం.ల వరకు అప్పు తీర్చుటకు మారిటోరియం విధించినారు మరియు ఈ నిధులు క్రింది తెలిపిన విధముగా కొంత గ్రాంటుగాను మరియు కొంత అప్పుగాను విడుదల చేయుదురు.

| స్కీమ్ | గ్రాంట్ (%) | అప్పు (%) |
|---|---|---|
| UI&G (JNNURM) | | |
| సాలిడ్ వేస్టు మేనేజ్ మెంట్ (SWM), వాహనములు మరియు లాండ్ ఫిల్ మినహాయించి | 90 | 10 |
| త్రాగు నీరు, (సోర్స్ ఆగ్‌మెంటేషన్ కాకుండ) భూగర్భ మురుగు నీటి పథకము మరియు డ్రైయిన్ల నిర్మాణము | 80 | 20 |
| సాలిడ్ వేస్టు మేనేజ్ మెంటు క్రింద వాహనములు, శానిటరీ లాండ్ ఫిల్, నీటి సరఫరా ఆగ్‌మెంటేషన్, అర్బన్ రెన్యువల్ మరియు హెరిటేజ్ ప్రిజర్వేషన్. | 80 | 20 |
| ట్రాఫిక్ మరియు ట్రాన్స్‌పోర్టు సెక్టార్ | 60 | 40 |
| BSUP (JNNURM) / IHSDP | | |
| స్లమ్ ఏరియాలో మౌళిక సదుపాయము అభివృద్ధి చేయుట | 100 | - |
| హౌసింగ్ | 50 | 50 |

APUFIDC వారు ఈ దిగువ పేర్కొనబడిన 4 ప్రాజెక్టులకు డ్రాఫ్ట్ అగ్రిమెంట్ పంపించి అగ్రిమెంట్ చేసి పంపించవలసినదిగా కోరియున్నారు. JNNURM వారి గైడ్‌లైన్స్ ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము వారు ఈ నాలుగు ప్రాజెక్టులకు పరిపాలనా ఆమోదము ఈ క్రింది తెలిపిన విధముగా మంజూరు చేయడమైనది.

రూ. లక్షలలో

| క్రమ సంఖ్య | ప్రాజెక్టు | జి.ఓ.నెం. | ప్రాజెక్టు విలువ | కేంద్ర ప్రభుత్వ వాటా (50%) | రాష్ట్ర ప్రభుత్వ వాటా (20%) | నగరపాలక సంస్థ వాటా (30%) |
|---|---|---|---|---|---|---|
| 1 | పట్టణములో స్టార్మ్ వాటర్ డ్రయిన్‌లు నిర్మించుట. | 5MA, తేది.03-01-07 | 4912.00 | 2456.00 | 982.40 | 1473.60 |
| 2 | పట్టణములో UGD సౌకర్యము ఏర్పాటు చేయుట. | 969MA, తేది.30-08-06 | 5656.00 | 2828.00 | 1131.00 | 1697.00 |
| 3 | పట్టణములో నీటి సరఫరా ఏర్పాటు చేయుట. | 970 MA, తేది.30-08-06 | 3548.00 | 1774.00 | 709.60 | 1064.40 |
| 4 | హౌసింగ్ బోర్డు కాలనీ, గుణదల మరియు దేవి నగర్ ఏరియాలలో UGD సౌకర్యము ఏర్పాటు చేయుట. | 383 MA, తేది.20-03-07 | 1985.00 | 992.50 | 397.00 | 595.50 |

పై పథకములకు విడుదల అగు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల గ్రాంట్లు మరియు లోను వివరములు:

రూ. లక్షలలో

| క్రమ సంఖ్య | ప్రాజెక్టు | కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల ద్వారా సమకూరు నిధులు | గ్రాంటు భాగము | అప్పు |
|---|---|---|---|---|
| 1 | పట్టణములో స్టార్మ్ వాటర్ డ్రయిన్‌లు నిర్మించుట. | 3438.40 | 2750.71 | 687.69 |
| 2 | పట్టణములో UGD సౌకర్యము ఏర్పాటు చేయుట. | 3959.20 | 3167.36 | 791.84 |
| 3 | పట్టణములో నీటి సరఫరా ఏర్పాటు చేయుట. | 2483.60 | 1986.88 | 496.72 |
| 4 | హౌసింగ్ బోర్డు కాలనీ, గుణదల మరియు దేవి నగర్ ఏరియాలలో UGD సౌకర్యము ఏర్పాటు చేయుట. | 1389.50 | 1111.60 | 277.90 |

పై ప్రాజెక్టులకు APUFIDC వారితో అగ్రిమెంట్ చేసిన తరువాతనే ఈ పథకములోని 3 మరియు 4వ విడతల సొమ్ము విడుదల అగును. కావున పైన పేర్కొనబడిన 4 ప్రాజెక్టుల రివాల్వింగ్ ఫండ్ యొక్క వివరములు కౌన్సిలు వారి ముందుంచుచూ, APUFIDC వారితో అగ్రిమెంట్‌చేయు విషయమును కౌన్సిలు వారి ముందుంచటమైనది. ఇదే విధముగా మిగిలిన 15 ప్రాజెక్టులలో అగ్రిమెంటు చేయుటకు తీర్మానించు విషయము కౌన్సిలు వారి ముందుంచటమైనది. (Rc.No.10196/JNNURM/2006)

129/130-ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్ నెం.94, ది.16.4.2008 Transport, Roads and Buildings (R.I) Department మరియు జి.ఓ.యం.యస్ నెం.252, ది. 28.8.2008 Transport, Roads & Buildings (R.I) Department ల యందు వివిధ ప్రభుత్వ శాఖలలో సదరు జి.ఓ.ల విడుదల నాటికి జరుగుచున్న మరియు జరుగబోవు ఇంజనీరింగు అభివృద్ధి పనులలోని బిట్‌మెన్(తారు) మరియు ఆయిలు రేట్లుపై ప్రైస్ ఎడ్జస్ట్‌మెంటును అమలుపర్చవలసినదిగా ఆదేశించడమైనది. జి.ఓ. ప్రతులను కౌన్సిల్ వారి ముందుంచడమైనది. కావున ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి సదరు జి.ఓ.లలో పొందుపరచబడిన నిబంధనలకు లోబడి విజయవాడ నగర పాలక సంస్థకు కూడా అన్వయించుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన అఫీసు వారి సూచన చదవడమైనది.(Rc.EE3-102463/2008)

130/131-ప్రభుత్వం వారు బిల్డింగ్ పీనలైజేషన్ మరియు రెగ్యులరైజేషన్ స్కీముపై గౌ. హై కోర్టు వారు డబ్ల్యూ.పి.నెం.1069/2008 మరియు ఇతర బ్యాచ్ కేసులపై ఇచ్చిన తీర్పు ప్రకారం సదరు స్కీము క్రింద మంజూరు చేయు అనుమతులకు గతంలో జారీచేసిన జి.ఓ.లు నెం.901, ది.31-12-2007, 112 ది.01-01-2008, మరియు 2 ది.02-01-2008లకు సవరణలు చేయుచూ జి.ఓ.నెం.395 ది.17-06-2009 మరియు మెమో నెం.26270/ M1/2005, ది.17-06-2009లను జారీ చేయుచూ B.P.S. క్రింద సమర్పించిన దరఖాస్తులు పరిష్కరించవలసినదిగా కోరివున్నారు.

కావున ప్రభుత్వం వారి జి.ఓ.ఎం.ఎస్.నెం.395 ది.17-06-2009 మరియు మెమో నెం.26270/M1/05, ది.17-06-2009లను సమాచారం మరియు రికార్డు చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.నెం.జి7-94356/07)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.27-06-2009 శనివారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
   మేయరు మరియు సభాధ్యక్షులు
2. శ్రీ వెంకట సత్యనారాయణ
3. శ్రీ ముసునూరి సుబ్బారావు
4. శ్రీ కలపాల అంబేద్కర్
5. శ్రీమతి అన్నే ప్రసన్న
6. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
7. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
8. శ్రీమతి తాడి శకుంతల
9. శ్రీమతి నల్లూరు ఉషారాణి
10. శ్రీమతి కోనేరు రమాదేవి
11. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
12. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
13. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
14. శ్రీమతి కోగంటి విమలకుమారి
15. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
16. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
17. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
18. శ్రీ మాగంటి వెంకట నరసింహరావు
19. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
20. శ్రీమతి కాజా సరోజ
21. శ్రీమతి అఫ్రీన్ సుల్తానా
22. శ్రీ అడపా శేషగిరి
23. శ్రీ కాశీనాధ్ దోనేపూడి
24. శ్రీ కోరాడ రామ్మోహన రావు
25. శ్రీ బుద్దా జగన్నాధం
26. శ్రీ యలకల చలపతి రావు
27. శ్రీ ఖాదర్
28. శ్రీ పత్తి నాగేశ్వర రావు
29. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
30. శ్రీ తాజ్‌నోత్ దాసు
31. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
32. శ్రీమతి కోళ్ళ సుధారాణి
33. శ్రీ షేక్ కరీముల్లా
34. శ్రీమతి చిలకా సలోమి
35. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
36. శ్రీ బోయి సత్యబాబు
37. శ్రీ మహదేవు అప్పాజీరావు
38. శ్రీ నూకల నాగేశ్వర రావు
39. శ్రీమతి మల్లిక బేగం
40. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
41. శ్రీ కునుకు రాజశేఖర్
42. శ్రీమతి వీరమాచినేని లలిత
43. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
44. శ్రీ సామంతపూడి నరసరాజు,
45. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
46. శ్రీ మీసాల రాజేశ్వర రావు
47. శ్రీ దోనేపూడి శంకర రావు
48. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
49. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
50. శ్రీ ఎరుబోతు రమణారావు
51. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
52. శ్రీ గోగుల రమణారావు
53. శ్రీ చిగురుపాటి బాబూరావు
54. శ్రీ బి.హెచ్.యస్.వి.జానారెడ్డి
55. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
56. శ్రీమతి మురిపాల సత్యవతి

**ఎక్స్-అఫిషియో సభ్యులు:-**

1. శ్రీ మల్లాది విష్ణు, ఎం.ఎల్.ఏ.,
   విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ
   శాసన సభ్యులు.

**కో-ఆప్టెడ్ సభ్యులు:-**

1. శ్రీ కోరాడ విజయ కుమార్
2. శ్రీమతి కడియం చారమ్మ
3. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ॥ మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

**సంతాప తీర్మానములు :**

1. భారతదేశం సంక్లిష్ట రాజకీయాల్లోకి అడుగిడుతున్న సంక్లిష్ట సమయంలో రాష్ట్రపతిగా వ్యవహరించి, కాపీ బుక్ రాష్ట్రపతిగా ప్రసిద్ధి చెందిన భారతదేశ మాజీ రాష్ట్రపతి శ్రీ రామస్వామి వెంకట్రామన్ గారు ది.27-1-2009న మృతి చెందినారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

2. విజయవాడ నగరపాలక సంస్థ మాజీ స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు కార్పోరేటర్‌గా సేవలందించిన శ్రీమతి సక్కూరి జయప్రద గారు ది.21-2-2009న మృతి చెందినారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

3. విజయవాడ నగరపాలక సంస్థ మాజీ కార్పోరేటర్ శ్రీమతి పోట్రు సుబ్బులమ్మ గారు ది.23-4-2009న మృతి చెందినారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

1/2 - ధృవపర్చుటమైనది.

2/3 - ప్రశ్నలు - జవాబులు

3/4 - నగర ప్రజలు మరియు వివిధ క్రీడా సంఘాల విన్నపములను దృష్టిలో వుంచుకొని కృష్ణా జిల్లా క్రికెట్ అసోసియేషన్ వారికి స్థలం కేటాయించు అంశమును తిరస్కరించడమైనది.

4/5 - ఒలంపిక్ భవన నిర్మాణమునకు స్టేడియం పడమర ప్రక్కన 1000 చ.గ. స్థలం ఇచ్చుటకు ఆమోదించడమైనది.

పై అంశము నందు టి.డి.పి., సి.పి.ఐ., సి.పి.ఐ.(యం.) సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

5/6 - నగర ప్రజలు మరియు వివిధ క్రీడా సంఘాల విన్నపములను దృష్టిలో వుంచుకొని, శ్రీ ఎ.రమణా రావు గారు కోరిన వాలీబాల్ శిక్షణా శిబిరమునకు స్థలం కేటాయింపు అంశమును తిరస్కరించడమైనది.

6/7 - వాయిదా వేయడమైనది.

7/8 - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

8/9 - ప్రత్యేక కమిటీల సభ్యుల జాబితా ఇందుతో జతపర్చడమైనది.

9/10- ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీ యొక్క తీర్మానం ఆమోదించడమైనది.
10/11- ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీ యొక్క తీర్మానం ఆమోదించడమైనది.
11/12- ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీ యొక్క తీర్మానం ఆమోదించడమైనది.

12/13- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
13/14- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
14/15- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
15/16- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
16/17- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
17/18- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**18/19-** ది.7-3-2009 నాటికి ఎలక్షన్ కోడ్ అమలులో వుండుట వలన ప్రభుత్వం వారి మెమోకు (నెం.1351/కె2/2009) వివరణ ఇచ్చుట జరుగలేదు. కావున, శ్రీమతి నిర్మల జ్యోతి, జూనియర్ అసిస్టెంట్‌కు విధించిన శిక్షను మొదటి తప్పుగా భావించి రద్దుపరచుటకు పునః పరిశీలన చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

**19/20-** రికార్డు చేయడమైనది.

**20/21-** రికార్డు చేయడమైనది.

**21/22-** రికార్డు చేయడమైనది.

**22/23-** ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**23/24-** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**24/25-** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**25/26-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**26/27-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**27/28-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**28/29-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**29/30-** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**30/31-** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**31/32-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**32/33-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**33/34-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**34/35-** ప్రతిపాదన ఆమోదించుచూ ప్రతి డివిజన్‌కు 5 ఎం.వి. ల్యాంపులు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**35/36-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**36/37, 68/69** మరియు **85/86** } ప్రతిపాదన ఆమోదించడమైనది.

**37/38-** జిల్లాలోని మలేరియా కేసుల్లో ఎక్కువ శాతం విజయవాడలో ఉన్నందున జిల్లాలో వున్న మలేరియా డిపార్టుమెంట్‌ను విజయవాడకు మార్చి విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వర్తించుటకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

**38/39-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**39/40-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**40/41-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**41/42-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**42/43-** మరియు **75/76** } ప్రతిపాదన ఆమోదించడమైనది.

**43/44-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**44/45, 46/47,** మరియు **74/75** } ప్రతిపాదన ఆమోదించడమైనది.

**45/46** – మేయరు గారి అధ్యక్షతన బి.ఆర్.టి.ఎస్., అమలుపై సమీక్షించుటకు అన్ని పార్టీల ప్రతినిధులతో ''కమిటీ''ను ఏర్పాటు చేస్తూ తీర్మానించడమైనది.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.**29-06-2009** సోమవారము ఉదయం గం.**11.00** లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

★★★

వాయిదా అనంతరము ది.**29-06-2009** సోమవారము ఉదయం గం.**11.00** లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరైన సభ్యులు

**1.** శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
మేయరు మరియు సభాధ్యక్షులు
**2.** శ్రీ వెంకట సత్యనారాయణ
**3.** శ్రీ ముసునూరి సుబ్బారావు
**4.** శ్రీ కలపాల అంబేద్కర్
**5.** శ్రీమతి అన్నే ప్రసన్న
**6.** శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
**7.** శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
**8.** శ్రీమతి తాడి శకుంతల
**9.** శ్రీమతి నల్లూరు ఉషారాణి
**10.** శ్రీమతి కోనేరు రమాదేవి
**11.** శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
**12.** శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
**13.** శ్రీ నడకుదిటి సుబ్బరాజు
**14.** శ్రీమతి కోగంటి విమలకుమారి
**15.** శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
**16.** శ్రీ బొడ్డు అప్పలనాయుడు
**17.** శ్రీ దాసరి దాస్ ప్రకాష్
**18.** శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
**19.** శ్రీమతి కాజా సరోజ
**20.** శ్రీమతి అఫ్రీన్ సుల్తానా
**21.** శ్రీ అడపా శేషగిరి
**22.** శ్రీ కాశీనాథ్ దోనేపూడి
**23.** శ్రీ కోరాడ రామ్మోహన రావు
**24.** శ్రీ బుద్దా జగన్నాథం
**25.** శ్రీ యలకల చలపతి రావు
**26.** శ్రీ ఖాదర్
**27.** శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
**28.** శ్రీ తాజ్‌నోత్ దాసు
**29.** శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
**30.** శ్రీమతి కోళ్ళ సుధారాణి
**31.** శ్రీమతి సుఖమంచి శైలజ
**32.** శ్రీమతి చిలకా సలోమి
**33.** శ్రీమతి చెన్నూరి సుభాషిణి
**34.** శ్రీ బోయి సత్యబాబు
**35.** శ్రీ నూకల నాగేశ్వర రావు
**36.** శ్రీమతి మల్లిక బేగం
**37.** శ్రీ కునుకు రాజశేఖర్
**38.** శ్రీమతి వీరమాచినేని లలిత
**39.** శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి
**40.** శ్రీ సామంతపూడి నరసరాజు
**41.** శ్రీ మీసాల రాజేశ్వర రావు
**42.** శ్రీ దోనేపూడి శంకర రావు
**43.** శ్రీ శిష్ట్లా రామలింగమూర్తి
**44.** శ్రీ ఎరుబోతు రమణా రావు
**45.** శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
**46.** శ్రీ గోగుల రమణారావు
**47.** శ్రీ చిగురుపాటి బాబూరావు
**48.** శ్రీమతి వీర్ల వరలక్ష్మి
**49.** శ్రీమతి మురిపాల సత్యవతి

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు:-</u>

**1.** శ్రీ లగడపాటి రాజగోపాల్, ఎం.పి.,
విజయవాడ పార్లమెంటు సభ్యులు.

<u>కో-ఆప్టెడ్ సభ్యులు:-</u>

**1.** శ్రీమతి చలపాటి లలితాదేవి
**2.** శ్రీమతి కడియం చారమ్మ
**3.** శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ॥ మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

**47/48–** గతంలో ఒక పరిధిలో ఉన్న ఖాళీ స్థలములకు మినహాయింపును ప్రభుత్వము వారిని కోరియున్నందున ఈ తీర్మానమును తిరస్కరించడమైనది.

**48/49–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**49/50–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**50/51–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**51/52–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**52/53–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**53/54–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**54/55–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**55/56–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**56/57–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**57/58–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**58/59–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**59/60–** తిరస్కరించడమైనది.

**60/61–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**61/62–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**62/63–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**63/64–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**64/65–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**65/66–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**66/67–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**67/68–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**68/69–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**69/70–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**70/71–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**71/72–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**72/73–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**73/74–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**74/75–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**76/77–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**77/78–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**78/79–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**79/80–** రావిచెట్టు సెంటర్ వద్ద గల శానిటరీ ఆఫీసు భవనం నందు తాత్కాలికముగా స్కూలు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**80/81–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**81/82–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**82/83–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**83/84–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**84/85–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**85/86–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**86/87–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**87/88–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**88/89–** 'చట్టపరము''గా అవకాశములేదని తెలియచేయడమైనది.

**89/90–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**90/91–** ఆఫీసు సూచనను ఆమోదించడమైనది.

**91/92–** పేద ప్రజల పునరావాస పథకములో నివాస గృహములు త్వరితగతిన నిర్మించుటకు కాంట్రాక్టర్లకు శాంక్షన్ విలువ కంటే అగుచున్న అదనపు వ్యయము (శాంక్షన్ జి.ఓ. ఆర్.టి. నెం.232 ఎం.ఏ., తేది: 11-2-2009 ) ఇచ్చి యున్నారు.

పెరిగిన అంచనాల మొత్తములో 50 శాతము ఖర్చు భరించుట కార్పోరేషన్‌కు భరించలేని భారం కనుక పెరిగిన వ్యయం మొత్తం ప్రభుత్వమే భరించవలసినదిగా తీర్మానించడమైనది.

**92/93–** రికార్డు చేయడమైనది.

**93/94–** వాయిదా వేయడమైనది.

**94/95–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**95/96–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**96/97–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**97/98–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**98/99–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**99/100 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**100/101–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**101/102–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**102/103–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**103/104–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**104/105–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**105/106–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**106/107–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**107/108–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**108/109–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**109/110–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**110/111–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**111/112–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**112/113–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**113/114–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**114/115–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**115/116–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**116/117–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**117/118–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**118/119–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**119/120–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**120/121–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**121/122–** నిధులు వెంటనే మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

**122/123–** సదరు అంశమునకు సంబంధించిన పూర్తి వివరములతో టౌన్ ప్లానింగ్ వారు తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**123/124–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**124/125–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**125/126–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**126/127–** సదరు తీర్మానములపై వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**127/128–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**128/129–** వాయిదా వేయడమైనది.

**129/130–** రికార్డు చేయడమైనది.
**130/131–** రికార్డు చేయడమైనది.

సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు రాత్రి గం.7.40 ని॥లకు సభ ముగిసినట్లు ప్రకటించినారు.

సం./– వి. రవీంద్ర,
సెక్రటరీ ,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./– ముత్తంశెట్టి వెంకట రత్న బిందు,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ,
విజయవాడ నగరపాలక సంస్థ.